మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - బుధవారం, 29 జనవరి 2025 సంపుటి: 9 సంచిక: 35 పేజీలు: 12 వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఇసుకేస్తే రాలనంత జనం

కుంభమేళాకు తండోపతండాలుగా తరలుతున్న భక్తులు 2

ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో 38వ జాతీయ క్రీడలు ప్రారంభమైనాయి. 18 రోజుల పాటు జరుగనున్న ఈ క్రీడోత్సవాల్లో 32 క్రీడాంశాల్లో దాదాపు 10,000 మంది క్రీడాకారులు 450 గోల్డ్ మెడల్స్(అదే సంఖ్యలో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్) కోసం పోటీ పడుతున్నారు.

దావోస్‌లో రూ.1,80 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

మేం సాధించిన గొప్ప విజయమే

ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసినా పెట్టుబడులు తెచ్చినం

రాజకీయంగా విభేదాలున్నా.. అభివృద్ధిలో వివాదాలొద్దు

మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే గమ్యం

హైదరాబాద్, మనం బ్యూరో: దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు సందర్భంగా చేసుకున్న భారీ పెట్టుబడుల ఒప్పందాలు కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేసినప్పటికీ దాదాపు రూ. 1,80 వేల కోట్ల ఒప్పందాలు చేసుకోవడం ప్రభుత్వంపై అంతర్జాతీయ స్థాయిలో ఉన్న విశ్వసనీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేస్తమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలైంది, ప్రభుత్వంపై , రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ చాలా మంది పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అనీ, రాజకీయంగా విభేదించినా రాష్ట్ర ...మిగతా 2లో

ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తం

రాష్ట్రాన్ని ప్రకృతి వనంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాపై అధ్యయనం

ఉన్నతాధికారుల కమిటీ

వారంలోపు నివేదిక సమర్పించాలె

ఇసుక మాఫియాను అరికట్టాలె 2

మరో రెండు ఐటీ పార్కులు

హైటెక్ సిటీ తరహాలో హైదరాబాద్ శివారులో ఏర్పాటు

- 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో శ్రీధర్‌బాబు సమావేశం
- పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమి కేటాయింపు

హైదరాబాద్, జనవరి 28 (మనం న్యూస్): నగర శివార్లలో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ...మిగతా 2లో

నేడు ఇస్రో నూరో ప్రయోగం

భారత అంతరిక్ష సంస్థ 'ఇస్రో' నేడు తన 100వ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్‌ను ప్రయోగించనున్న నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇస్రో సరికొత్త మైలురాయిని దాటనున్నట్టు తెలిపారు.

మోడీ అమెరికా పర్యటన

ఫిబ్రవరిలో ట్రంప్‌తో భేటీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోడీ త్వరలోనే అమెరికాలో పర్యటించనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.. ఫిబ్రవరిలో ఆయన వైట్‌హౌజ్‌కు వచ్చే అవకాశాలున్నాయని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. వచ్చే నెలలో తాను మోడీతో సమావేశమవుతున్నట్టు ఆయన ఇటీవల చెప్పారు. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్‌తో భారత ప్రధాని మోదీ సోమవారం ఫోన్లో మాట్లాడిన విషయం విదితమే. దీనిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్..''సోమవారం ...మిగతా 2లో

కోల్డ్ ప్లే కాన్సర్ట్‌తో ఎకానమీకి బూస్ట్

- ఈ ప్రదర్శనలకు మన దేశంలో మంచి స్కోప్
- ఉత్కర్ష ఒడిశా సదస్సులో ప్రధాని మోడీ

2

సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

సంగారెడ్డి, జనవరి 28 (మనం న్యూస్): కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో.. రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీని ఎన్నుకున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన జాన్ వెస్లీ గతంలో ఆ పార్టీ యువజన విభాగం డీవైఎఫ్ఐ, కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.

గద్దర్‌పై బండివి దిగజారుడు వ్యాఖ్యలు

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్

హైదరాబాద్, మనం బ్యూరో: రాజకీయ ఉనికి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గద్దర్‌పై బండి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ లెప్ట్ ...మిగతా 2లో

అన్ని రంగాల్లో విఫలం

నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు కారణం ఆ పార్టీయే

- జిల్లా అభివృద్ధిపై చర్చకు కోమటిరెడ్డి ముందుకు రావాలె
- రైతు రుణమాఫీ ఏకకాలంలో ఇంతవరకు చేయలేదు
- కాంగ్రెస్ పాలనలో 410 మంది రైతుల ఆత్మహత్యలు
- బీఆర్ఎస్ పార్టీ రైతు ధర్నాల్లో కేటీఆర్

నల్లగొండ, జనవరి 28(మనం ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ రైతు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ...మిగతా 2లో

అత్యాధునిక వసతులతో

ఉస్మానియా హాస్పిటల్

డిజైన్లను పరిశీలించిన మంత్రి దామోదర

31న శంకుస్థాపనకు ఏర్పాటు

హైదరాబాద్, మనం బ్యూరో: అత్యాధునిక వైద్య చికిత్సలు అందించడానికి ఆధునిక సౌకర్యాలు, మౌలిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నట్లు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ వెల్లడించారు. ఈనెల 31న ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం సమావేశంలో డిజైన్లను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉస్మానియా హాస్పిటల్ తెలంగాణకు తలమానికమనీ, చిన్న పొరపాటుకు తావు లేకుండా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. ఉస్మానియా హాస్పిటల్‌లో ప్రజలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. పేషెంట్లు, డాక్టర్లు, మెడికల్ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి కావాల్సిన అన్ని సదుపాయాలతో భవనాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దశాబ్దాల ఉస్మానియా ఆసుపత్రి కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తు, సీఎం సెక్రటరీ సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో శివశంకర్, టీజీఎంఎస్ఐడీసీ ఎండి హేమంత్, డీఎంఈ నరేంద్ర కుమార్, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంత పైశాచికమా?

భార్యను కిరాతకంగా హత్య చేసిన గురుమూర్తి మృగత్వంపై

సైబరాబాద్ సీపీ సుధీర్‌బాబు

నిందితుడిని మీడియా ముందు పెట్టిన పోలీసులు

2

అదరగొడుతున్న మన ఆడ బిడ్డ త్రిష

59 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సులతో 110 పరుగులు

- ఒక టీ 20 మ్యాచ్‌లో సెంచరీతో పాటు మూడు వికెట్లు తీసిన తొలి క్రికెటర్‌గా రికార్డు
- అండర్-19 మహిళల వరల్డ్ కప్ క్రికెట్‌లో స్కాట్లాండ్‌పై భారత్ ఘన విజయం

12

ఫ్యామిలీ ఫస్ట్

కుటుంబమే ముఖ్యం.. ఆ తరువాతే ఏదైనా

వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అవసరమన్నవారు 78% మంది

'పని గంటల'పై నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడి

ఢిల్లీ: ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ప్రారంభించిన 'పని గంటల'పై చర్చోపచర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. వారానికి 72 గంటలు.. 90 గంటల పని.. అంటూ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోన్న నేపథ్యంలో ఉద్యోగులు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు ఒక సర్వే జరిగింది. జాబ్సైట్ ఇండీడ్ సంస్థ నిర్వహించిన ఈ సర్వేలో పాల్గొన్న 78 శాతం మంది భారతీయులు కుటుంబమే తమకు ప్రాధాన్యమని పేర్కొనడం గమనార్హం. దాని తర్వాతే ఏదైనా అనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ వివరాలతో కూడిన 'ఫ్యూచర్ కెరీర్ రిజల్యూషన్ రిపోర్ట్'ను ఆ సంస్థ విడుదల చేసింది. పాల్గొన్న భారతీయుల్లో ...మిగతా 2లో

మేం సాధించిన గొప్ప విజయమే

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి విషయంలో వివాదాలకు వెళ్లొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా వ్యాపార సంస్థలను ప్రోత్సహిస్తమనీ, మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ ఎకనామీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామనీ, సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామనీ, ఇది భవిష్యత్తులో మన సాంకేతికతను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ అంటేనే బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందన్నారు. గతేడాది దావోస్‌లో రూ.40 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయనీ, ఇది స్థిరమైన, వ్యాపార అనుకూలమైన ప్రభుత్వం అని వ్యాపారులు విశ్వసించారనీ, అందుకే ఈసారి దాదాపు రూ.లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనీ, అధునాతన సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చేలా ప్రణాళిక రూపొందించామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

గద్దర్‌పై బండివి దిగజారుడు వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

భావజాలం గురించి బండి మాట్లాడుతున్నారనీ, ఎంతోమంది కరసేవకులను కాల్చి చంపిన వాళ్లకు అవార్డులు ఇచ్చారని పేర్కొన్నారు. అలాంటి భావజాలం ఉన్న వారిని ఎంత మందిని మీ పార్టీలో చేర్చుకోలేదని ప్రశ్నించారు.

గద్దర్ త్యాగం మర్చిపోయి కించపరిచే విధంగా మాట్లాడిండనీ, బండి సంజయ్ ఆయన స్థాయికి తగ్గట్లు మాట్లాడాలని హితవు పలికారు. పద్మ అవార్డులకు కూడా పార్టీ రంగు పులుముతున్నారనీ, మీ వల్ల వాటి విలువ దిగజారుతుందని వ్యాఖ్యానించారు. గద్దర్‌ను కించపరిస్తే ప్రతీ ఉద్యమకారుని కించపరిచినట్లేనన్నారు.

మీరు అవార్డు ఇచ్చినా ఇవ్వకపోయినా గద్దర్ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాడని స్పష్టం చేశారు. సాక్షాత్ ప్రధాన మంత్రి గద్దర్‌ను ప్రశంసించిన విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయిండనీ, తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన పాటలతో తెలంగాణ వచ్చిందని బీజేపీ నేతలు మాట్లాడిన విషయాలను గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

ముఖ్యమంత్రిపై పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఎంపై ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు తదితరులు ఉన్నారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని, కాబట్టి ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరపాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు.

మోడీ అమెరికా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం మోడీతో సుదీర్ఘంగా మాట్లాడా. భారత్‌తో మనకు మంచి అనుబంధముంది. బహుశా వచ్చే నెలలో ఆ దేశ ప్రధాని వైట్‌హౌజ్‌కు రావొచ్చు'' అని బదులిచ్చారు.ఈసందర్భంగా అక్రమ వలసదారుల అంశంపైనా మోడీతో తాను చర్చించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ''అక్రమ వలసదారులుగా వచ్చిన భారతీయులను చట్టబద్ధంగా స్వదేశానికి రప్పించే విషయంలో భారత్ సరైన నిర్ణయం తీసుకుంటుందని నేను విశ్వసిస్తున్నా'' అని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాపై అధ్యయనం

సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్, మనం బ్యూరోః ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఏ విధంగా సరఫరా చేయాలనే దానిపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకోసం అధ్యయన కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీదర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్‌కుమార్‌ను నియమించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా గనుల శాఖపై మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించనున్న నేపథ్యంలో ఇసుక సరఫరాపై సమగ్ర అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదనీ, అదే సయమంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి వారంలో నివేదిక సమర్పించాలని అధ్యయన కమిటీని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, మాణిక్ రాజ్ పాల్గొన్నారు.

ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తం

హైదరాబాద్, మనం బ్యూరోః అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మందిరాల దర్శనం కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళుతున్నాం, ఇకపై పర్యాటక పాలసీ తీసుకొచ్చి రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందనీ, రాష్ట్రాన్ని ప్రకృతివనంగా మార్చాల్సి ఉందని పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సినీ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వికారాబాద్ అటవీ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందనీ, రాబోయే రోజుల్లో ఒది అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మారనుందని వెల్లడించారు. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక ప్రాంతాలు రావాల్సి ఉందనీ, తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తామనీ, దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలోనే రూపొందిస్తామని వెల్లడించారు. టెంపుల్, ఎకో టూరిజంతో రాష్ట్రానికి గుర్తింపుతో పాటు ఆదాయం కూడా సమకూరుతుందన్నారు. తెలంగాణలో రామప్ప, వేయి స్తంభాల గుడి వంటి ప్రసిద్ధ

స్థలాలు ఎన్నో ఉన్నాయనీ, నల్లమల అడవులు, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలు మన రాష్ట్రంలో ఉన్నాయని గుర్తు చేశారు. వనజీవి రామయ్య వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలనీ, రాష్ట్రాన్ని ఒక ప్రకృతి వనంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25 వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి ఎగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి.

ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం ః చిరంజీవి

ప్రముఖ సినీ నటుడు చిరంజీవి మాట్లాడుతూ ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రదేశం మీ అందరి కన్నా నాకు బాగా తెలుసనీ, హైదరాబాద్‌లో ఇల్లు కడుతున్నానని తెలిసి రాందేవ్ కొన్ని మొక్కలు ఇచ్చాడని తెలిపారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటామనీ, ఇండియాకు తీసుకెళ్తే బాగుండేదనిపించేదని పేర్కొన్నారు.

ఇక్కడ హైదరాబాద్ శివార్లలో అవి లభిస్తున్నాయంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఒకప్పుడు వాటి ధరలు, లక్షల్లో ఉండేవనీ, ఇప్పుడు కోట్లల్లో ఉంటున్నాయనీ, అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది కొనలేనేమోనని వ్యాఖ్యానించి సభలో నవ్వులు పూయించారు.

కోల్డ్ ప్లే కాన్సర్ట్‌తో ఎకానమీకి బూస్ట్

భువనేశ్వర్ః విశ్వవ్యాప్తంగా యువతను ఉర్రూతలూగిస్తున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే' ఇప్పుడు మన దేశంలోనూ సందడి చేస్తోంది. ఇటీవల రెండు నగరాల్లో జరిగిన కోల్డ్ ప్లే ఈవెంట్లకు యువత ఫిదా అయింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా దీని గురించి మాట్లాడారు. ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని తన ప్రసంగంలో 'కోల్డ్ ప్లే' ప్రదర్శనలను ప్రస్తావిస్తూ ఎకానమీకి బూస్ట్ ఇచ్చే దిశగా కాన్సర్ట్ ఆలోచన చేయాలన్నారు. భువనేశ్వర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఉత్కర్ష ఒడిశా సదస్సుకు ప్రధాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''ముంబయి, అహ్మదాబాద్‌లో నిర్వహించిన కోల్డ్ ప్లే కాన్సర్ట్ అద్భుత చిత్రాలను మీరు వీక్షించే ఉంటారు. ఇలాంటి లైవ్ కాన్సర్ట్‌లకు మన దేశంలో మంచి స్కోప్ ఉందని చెప్పేందుకు ఆ షోలు నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద కళాకారులు.. ఇప్పుడు భారత్ వైపు ఆకర్షితులవుతున్నారు'' అని మోడీ తెలిపారు.

గత 10ఏళ్లుగా లైవ్ ఈవెంట్లు, కాన్సర్ట్‌ల ట్రెండ్ పెరుగుతోంది. దేశంలో కాన్సర్ట్ ఎకానమీ రంగం రోజురోజుకీ వృద్ధి చెందుతోంది. సంగీతం, నృత్యం, కథలకు సంబంధించి మనది ఘనమైన వారసత్వం. ఇలాంటి దేశంలో కాన్సర్ట్‌లకు విశేష ఆదరణ లభిస్తుంది. ఇందుకు తగ్గ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగాలు దృష్టి సారించాలి. కాన్సర్ట్ ఎకానమీకి మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలి'' అని ప్రధాని సూచించారు.'మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్ వరల్డ్ టూర్'లో భాగంగా కోల్డ్ ప్లే బ్యాండ్ దేశంలో ఐదు కాన్సర్ట్‌లను నిర్వహించింది. వీటికి విపరీతమైన క్రేజ్ లభించింది. ముంబయి, అహ్మదాబాద్‌లో ఇచ్చిన ఈ ప్రదర్శనలకు బాలీవుడ్, క్రీడా ప్రముఖులతో పాటు యువత భారీ సంఖ్యలో హాజరైంది.

మరో రెండు ఐటీ పార్కులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.100కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి? నగర శివార్లల్లో ఏయే ప్రాంతాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తోందని తెలిపారు.

ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా రవాణా సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటి వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ప్రత్యేక పాలసీ రూపొందించాలని నిర్ణయించామని, పెట్టుబడితో పాటు కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తామని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో 100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామని, ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పించనుందని శ్రీధర్‌బాబు తెలిపారు.

మహాకుంభమేళాలో పుణ్యస్నానం పూర్వజన్మ సుకృతం

- నమోవందే గోమాతరం ఆలిండియా అధ్యక్షుడు సురేష్

హైదరాబాద్, మనం న్యూస్ః మహా కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించడం పూర్వ జన్మ సుకృతమని నమోవందే గోమాతరం ఆలిండియా అధ్యక్షుడు సురేష్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఈ మహా కుంభమేళాలో తొలి పుణ్యస్నానం ఆచరించడంతో పాటు భాగవత పారాయణం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అనంతశ్రీ విభూషిత్ శంకరాచార్య స్వామి స్వరూపానంద సరస్వతీ ఆశీర్వాదం అందుకున్నట్లు వెల్లడించారు. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి దాదాపు 45 కోట్ల మంది ప్రజలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు కనీవినీ ఎరుగని ఏర్పాట్లు చేయగా ప్రజలు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారనీ, దీనిని భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ ప్రతీకగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక మతానికి చెందిన కార్యక్రమం కాదు, సామాజిక ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక అని ఈ సందర్భంగా సురేష్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైంది

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వరిసాగులో నంబర్ వన్ స్థాయికి చేరుకున్నదంటే అది సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, చెప్పిన సమయానికి రైతు భరోసా ఇవ్వడంలో ఆ పార్టీ విఫలమైందని విమర్శించారు. ఇక నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. వారి పాలనలో రైతుల కష్టాలకు సంబంధించి సరైన చర్యలు తీసుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా ఇవ్వదని ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ పార్టీ స్పష్టంగా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. నాట్లప్పుడు కాదు.. ఓట్లప్పుడే రైతు భరోసా పడుతుందని కాంగ్రెస్ విధానాన్ని విమర్శించారు. నల్లగొండ జిల్లా అభివృద్ధి గురించి చర్చకు దమ్ముంటే కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్లాక్ టవర్ వద్దకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ప్రతి ఎకరాకు 15000 రైతు భరోసా ఇస్తానని, 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని సీఎం రైతులకు హామీ ఇచ్చి ఇప్పటివరకు చేయలేదు అన్నారు. ప్రతి రైతుకు రూ.17500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని పేర్కొన్నారు. అయితే గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలు చెప్పకుండానే 11 విడతల్లో రూ.73 వేల కోట్లు రైతుబంధు పేరుతో అందజేసిన విషయం గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పథకం అంటే వైయస్సార్, రైతుబంధు పథకం అంటే కేసీఆర్ అంటూ ఈ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని గుర్తు చేశారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ మాటల ప్రకారమే రైతు బంధువులు లేకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న కాలంలో భారత దేశంలోనే అత్యధిక వరి పంట పండించిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దామని, అదే క్రమంలో తెలంగాణలోనే అత్యధికంగా వరి పంట పండించిన జిల్లాగా నల్లగొండ గెలిచిందన్నారు. గత పాలకులు టెల్పాండ్ గ్రామాలకు నీళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, కానీ కెసిఆర్ అధికారులకు వచ్చిన తర్వాత ఆ గ్రామాలకు నీళ్లు ఇచ్చి వరి పంట సాగు చేసే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి రైతుకు నీరు అందేలా కృషి చేసిన ఘనత ఆయనదేనన్నారు. మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలల్లో మరణాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ అధికారులకు వచ్చిన తర్వాత 410 మంది రైతులు, 50 మంది గురుకుల విద్యార్థులు, 35 మంది చేనేత కార్మికులు మరణించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును టిఆర్ఎస్ ఎక్కడ బట్టబయలు చేస్తుందని కుటలో భాగంగానే సన్యాసి కోమటిరెడ్డి మంత్రి ధర్నాకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి సంబంధించి ప్రశ్నించాలంటే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నల్లగొండ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మహాధర్నాకు అనుమతి ఇచ్చినందుకు హైకోర్టుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇక భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం మాత్రమే కాకుండా, రైతుల కోసం తాము ఎంతగానో పనిచేస్తున్నామనే సందేశాన్ని ప్రజలకు అందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఆదివాసీల ఐక్యతకు ప్రతీక నాగోబా జాతర

- ఆదివాసీలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, మనం ప్రతినిధిః ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల ఐక్యతకు ప్రతీక నాగోబా జాతర అని కేసీఆర్ పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ వేదికగా నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు నాగోబా జాతర కొనసాగనుంది. తెలంగాణలో జరిగే ఈ ఆదివాసీ సంబురం తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందింది. మెస్రం వంశీయులు మంగళవారం నాగోబా జాతర పూజలను ప్రారంభించారు. గంగా జలాన్ని, ఆలయ ప్రాంగణంలోని మురాడి వద్దకు మెస్రం వంశీయులు తీసుకొచ్చారు. గ్రామంలోని పాత ఆలయం నుంచి నాగోబా విగ్రహాన్ని ఊరేగింపుగా గర్భగుడిలో భద్రపరిచారు. అనంతరం ఆలయ సమీపంలోని కోనేరు నుంచి మట్టి కుండల్లో నీటిని తీసుకువచ్చి పుట్టలు చేస్తారు.

అర్ధరాత్రి 11:30 సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మెస్రం వంశీయులు పాల్గొంటారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో తెలుగు రాష్ట్రాల నుంచి కాక మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారు.ఏటా పుష్యమాసంలో నెలవంక తొంగి చూడటంతోనే.. నాగోబా జాతరకు సన్నాహాలు మొదలవుతాయి. నెలవంక కనిపించిన రెండో రోజు మెస్రం వంశీయులు నాగోబాకు తొలిపూజలు చేస్తారు. తర్వాత ప్రత్యేకంగా తయారుచేసిన ప్రచార రథంలో వారం రోజులు గ్రామాల్లో తిరుగుతూ జాతరకు హాజరు కావాల్సిందిగా మెస్రం వంశీయులను ఆహ్వానిస్తారు. జాతరకు పక్షం రోజుల ముందు ఈ మహత్తర క్రతువుకు శ్రీకారం చుడతారు. తమ దైవం నాగోబాకు అభిషేకానికి గానూ గంగాజలం తీసుకురావడానికి మెస్రం వంశీయులు ప్రయాణం అవుతారు. కేస్లాపూర్ నుంచి జన్నారం మండలం కలమడుగు వరకు దాదాపు వంద కిలోమీటర్లు కాలినడకన బయల్దేరి వెళ్తారు. అడవి దారిలో చెప్పుల్లేకుండా నడక సాగిస్తారు. అక్కడి హస్తలమడుగు దగ్గర పంచలింగాలకు పూజ చేసి 151 కలశాలతో గోదావరి జలాలను తీసుకొని కాలినడకన తిరుగు ప్రయాణం అవుతారు.

ఇసుకేస్తే రాలనంత జనం

- నేడు ఒక్క రోజే 10 కోట్ల మంది వస్తారని అంచనా
- అడ్వైజరీ జారీ చేసిన యూపీ అధికారులు

లక్నోః మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది జనం ప్రయాగ్‌రాజ్‌కు క్యూ కడుతున్నారు. ఇప్పటివరకు దాదాపు 15కోట్ల మంది త్రివేణి సంగమానికి రాగా.. సంక్రాంతి ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది వచ్చినట్లు అంచనా. ఈ క్రమంలో పవిత్ర దినంగా భావించే మౌని అమావాస్య రోజున సుమారు 10కోట్ల మంది పుణ్యస్నానాల కోసం రానున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు.. భక్తులకు తాజా అడ్వైజరీ జారీ చేశారు. భద్రతా నియమాలు పాటిస్తూ, అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఫ్యామిలీ ఫస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఐదుగురిలో నలుగురు.. అంటే, 78 శాతం మంది కుటుంబ బంధాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపినట్టు ఇండీడ్ తెలిపింది. 2025 కెరీర్లో రాణించడం కంటే భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో గడపడానికే అధిక ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. తక్కువ పని ఒత్తిడి ఉండేలా చూసుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలనుకుంటున్నట్లు ఉద్యోగులు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయన్న ఆశాభావాన్ని ఇదే సర్వేలో పలువురు వ్యక్తం చేశారు.2024 డిసెంబర్ నుంచి 2025 జనవరి మధ్య భారత్ సహా జపాన్, ఆస్ట్రేలియా దేశాల్లో ఇండీడ్ ఈ సర్వే నిర్వహించింది. ఇందులో భారత్ నుంచి 2507 మంది సర్వేలో పాల్గొన్నారు. భారతీయ ఉద్యోగుల్లో పని, వ్యక్తిగత జీవితానికి మధ్య సమతూకం కోరుకునే వారి సంఖ్య పెరుగుతోందని ఇండీడ్ మార్కెటింగ్ డైరెక్టర్ రాచెల్ టాన్స్లీ పేర్కొన్నారు. అంతేకాదు ఎక్కువ సంపాదించడం ముఖ్యమే అయినా జీవితంలో ఎదగడమనేది నిచ్చెనమెట్లు కాదని చాలా మంది భావిస్తున్నారని చెప్పారు. భద్రత, పనికి సరైన వేతనం, ఇతర ప్రయోజనాలు వంటివి కూడా చూస్తున్నారని సర్వేలో తేలింది.

ఇంత పైశాచికమా?

సిటీబ్యూరో, మనం న్యూస్: జంట తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన మహిళ కిరాతక హత్య కేసు మిస్టరీ వీడింది. అత్యంత దుర్మార్గంగా భార్యను హత్య చేసినట్లుగా భర్తను పోలీసులు శాస్త్రీయంగా విశ్లేషించి నిర్ధారించారు. మంగళవారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. పోలీసులకు సవాల్‌గా మారిన మహిళ హత్య కేసుకు సంబంధించిన వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు మీడియాకు వివరించారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా? అని మేం నివ్వెరపోయాం. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదు. క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు. సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకటమాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజీలో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృతదేహాన్ని

ఓబీసీల హక్కుల సాధనకు మరిన్ని ఉద్యమాలు చేయాల్సిందే

రాజకీయాలకు అతీతంగా సంఘటితంగా ముందుకు పోదాం

మున్నూరుకాపు క్యాలెండర్ అవిష్కరణలో ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్, మనం ప్రతినిధి : అన్ని రంగాలలో ఓబీసీల న్యాయమైన హక్కుల సాధనకు,సముచిత వాటా దక్కించుకునేందుకు మరిన్ని ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం తెలంగాణ గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఓబీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి, న్యాయమైన హక్కుల సాధనకు ఢిల్లీ,చెన్నై, హైదరాబాద్, తెలంగాణలోని పలు చోట్ల మున్నూరుకాపులు అగ్రభాగాన ఉండి పోరుసల్పారని,ఉద్యమిస్తున్నామన్నారు.పటేల్స్ హక్కుల సాధనకు గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన చిరాగ్ పటేల్, ఉత్తరప్రదేశ్ లో కుర్మీల హక్కుల కోసం పోరుసల్పిన రవి పటేల్ మంగళవారం ఎంపీ రవిచంద్ర, మున్నూరుకాపు ప్రముఖులు సీ.విఠల్, బొంతు రాంమోహన్, వీ.ప్రకాష్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,మరికల్ పోత సుధీర్ కుమార్, చెరుకూరి శేషగిరిరావు, లవంగాల అనిల్,ఆవుల రామారావులతో సమావేశమయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మున్నూరుకాపు,తెలగ,బలిజ,కాపు,ఒంటరి, తూర్పు కాపు అంటూ వేర్వేరు పేర్లతో పిలువబడుతున్నా తామందరం ఒకటేనన్నారు.గతంలో రెండు మూడు సంఘాలుగా ఉన్నా, తామిప్పుడు 'ఒకే కులం-ఒకే సంఘం 'నినాదంతో సంఘటితంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలోని మొత్తం జనాభాలో 20శాతానికి పైగా ఉన్నామని, ఆర్థిక,రాజకీయ రంగాలలో మరింతగా ఎదిగేందుకు అంకితభావంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ప్రబల శక్తిగా ఎదిగిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ వాడేనని, ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆయన ఫోటో కూడా పెడుతుండడం విశేషమని వారికి తెలిపారు.కేసీఆర్ హయాంలో 10మంది మున్నూరుకాపు ఎమ్మెల్యేలు ఉంటే, ఇప్పుడీ సంఖ్య 3కు దిగజారిందని, మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిధిలో 28మంది ఎమ్మెల్యేలు ఉన్నారని,ఈ మహానగరం మేయర్ గా మున్నూరుకాపు అయిన బొంతు రాంమోహన్ విశేష సేవలందించారని,ప్రస్తుత మేయర్ విజయలక్ష్మీ కూడా తమ ఆడబిడ్డేనని వివరించారు. కేసీఆర్ 10ఏండ్ల పాలనలో హైదరాబాద్, తెలంగాణ అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు.ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు,సంస్థలన్నింటికి హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని అతిథులకు వివరించారు.అన్ని రంగాలలో ఓబీసీల న్యాయమైన హక్కులు, వాటా దక్కించుకునేందుకు ప్రాంతాలు,రాజకీయాలకు అతీతంగా మనమందరం మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఈ సందర్భంగా చిరాగ్,రవిలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు నేతలు గంధం నాగేశ్వరరావు,కోట్ల వినోద్ కుమార్,ఆర్వీ మహేందర్,మాధవ్, దుబ్బాని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పది యేండ్ల పాలన మొత్తం వైఫల్యాలే

- **అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్**

రంగారెడ్డి, జనవరి 28 (మనం న్యూస్): బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో వైఫల్యాలు విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదని సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్ అన్నారు. మంగళవారం సరూర్నగర్ లోని ఏఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుండడంతో జీర్ణించుకోలేక బలంగా నిలబడిన కేఎల్ఆర్కు ప్రతి అడుగును వ్యతిరేకిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎంఐ గుల్షానీ ,ఎన్.ధన్రాజ్ గౌడ్, జంగారెడ్డి, అరుణ సంగీత, షఫీ , మహమ్మద్ నయీం, నరేరీగౌడ్ పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సంకీర్తన అకాడమీ వార్షికోత్సవం

రంగారెడ్డి, జనవరి 28 (మనం న్యూస్): ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో సంగీత గురువు ఎమ్. సత్యవతి , కృష్ణా రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ 7 వ వార్షికోత్సవం కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పిల్లలకు చక్కని సంగీతం, సంస్కారం నేర్పించడానికి, మహిళామణులకు తమ రోజు వారి ఒత్తిడి నుండి ఆధ్యాత్మికత, ఉత్సాహం కలగలిపిన చక్కని వ్యాపకంగా ఈ సంగీత తరగతులు ఎంతో ఉపయోగ పడుతున్నాయని అన్నారు.శాస్త్రీయ సంగీత గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాలతో శ్రోతలను అలరించారు.ప్రత్యేక అతిథులుగా హాజరైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ నరసింగా రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగీత గురువు నూకల జగదీశ్వరి , సోమయాజులు , యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మైసయ్య , సత్యనారాయణ , వెంకటేశ్వరులు , కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్. మాధవ రెడ్డి , తబలా వాద్యకారులు గంగాధర్, ఇతర సంగీత వాద్యకారులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతుకలను విజయవంతం చేయాలి

- **ఎస్సి వర్గీకరణలో ఎంజెఎఫ్ విశేష కృషి మరువలేనిది**
- **ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్**

హుజూర్ నగర్,జనవరి28,(మనం న్యూస్): లక్ష డప్పులు వెయ్యి గొంతుకలను విజయవంతం చేయాలని అలాగే ఎస్సి వర్గీకరణలో ఎంజెఎఫ్ విశేష కృషిని మరువలేనిదని హుజూర్ నగర్ నియోజకవర్గ ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అన్నారు. మఠంపల్లి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం ఎంజెఎఫ్ మండల కమిటీ ని నియోజకవర్గ ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు.మఠంపల్లి మండల అధ్యక్షులుగా పల్లె సుధాకర్,ఉపాధ్యక్షులు చిలక సైదయ్య,కార్యదర్శిగా దేవపంగు మంగయ్య, కోశాధికారిగా కొత్తపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో ఎంజెఎఫ్ పాత్ర కీలకంగా ఉందని ఫిబ్రవరి 7న జరిగే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు,కాంపాటి సందీప్,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి,నియోజకవర్గ కోశాధికారి రుద్రపంగు శ్యామ్,మండల ఎంఈఎఫ్ అధ్యక్షులు చిన్నపంగు విజయ్,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు,వర్కింగ్ ప్రెసిడెంట్ కురాకుల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జైళ్ల శాఖ రిట్రీట్ 2024 ప్రారంభోత్సవం

రంగారెడ్డి, జనవరి 28 (మనం న్యూస్): తెలంగాణ జైళ్ల శాఖ రిట్రీట్ 2024 కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక, ప్రణాళిక శాఖ కె. రామకష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జైళ్ల పరిపాలన, సంస్కరణలను మెరుగుపరిచే లక్ష్యంతో సాంకేతికత, మాదకద్రవ్యాల వ్యసనం, రద్దీ, భద్రత, సంక్షేమం , మహిళల జైళ్లు వంటి కీలక అంశాలపై ఈ తిరోగమనం దష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్, జైళ్ల ఐజీ వై. రాజేష్, ఎన్. మురళీ బాబు, జైళ్ల ఐజీ డాక్టర్ డి.శ్రీనివాస్, జైళ్ల శాఖ డిఐజి (హైదరాబాద్ రేంజ్) ఎం. సంపత్, డిఐజి ఆఫ్ జైళ్ల (వరంగల్ రేంజ్) ఇతర సీనియర్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలి

- **స్కూల్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి**
- **స్కూల్ భవన నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తాం**
- **విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ , జనవరి 29(మనం ప్రతినిధి): విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .మంగళవారం నల్గొండ జిల్లా, కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జడ్పీహెచ్ఎస్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఆమె తనిఖీ చేసిన అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె అన్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నూతన భవనం నిర్మాణంతోపాటు, కేజీబీవీ పాఠశాల నూతన భవనాన్ని సైతం పూర్తి చేయాలని, త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపించిన సామాగ్రిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంఘము అభివృద్ధికి కృషి చేయాలి

- **అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్**

రంగారెడ్డి, జనవరి 28 (మనం న్యూస్): రాజకీయాలకు అతీతంగా సంఘము అభివృద్ధికి కృషి చేయాలి అని తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం నాగోల్ గౌడ రావుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కులం వృత్తి సమస్యలు వచ్చే సమయంలో రాజకీయాలు వద్దు అని ఐక్యంగా ఉండటానికి సంఘం ఎంతో అవసరం అని అన్నారు.సమాజంలో వృత్తి దారులందరికి స్కిల్ డెవలప్మెంట్ ట్రెయినింగ్ ఇవ్వాలి అని అన్నారు. వ్యక్తుల సమస్యలు వచ్చినప్పుడు రాజకీయంగా పక్కకు పెట్టి అతని సమస్య పరిష్కారానికి అందరూ తోడవాలన్నారు. ఐక్యంగా ఉంటేనే సంఘం బలపడి సమాజంలో మర్యాద, గౌరవం ఇస్తారని తెలిపారు. 60 ఏండ్ల చరిత్రలో ఎంతో ఉద్యమాలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, యట్టేశ్ గౌడ్, కట్ట ఈశ్వరయ్య గౌడ్, కొలను చంద్రశేఖర్ ఆజాద్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య గౌడ్, బద్దం రామకృష్ణ గౌడ్, కంది కంటి శ్రీధర్ గౌడ్, కొత్త మహేష్ , దేవేందర్ గౌడ్ తదితరులున్నారు.

బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్ కు ఘన సన్మానం

శంకరపట్నం,జనవరి 28(మనం న్యూస్): శంకరపట్నం మండలం బిజెపి మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ఏనుగుల అనిల్ ను శంకరపట్నం మండలం దళిత సంఘ నాయకులు దాసరపు భద్రయ్య, బొజ్జ రవి, సముద్రాల సంపత్,కోడూరి మహేష్ చల్లూరి రాజేందర్, బిజిలి సారయ్య, ఆరెపల్లి తిరుపతి శాలువతో ఘనంగా సన్మానించారు.

విద్యుత్ సౌకర్యం లేక ప్రారంభం కాని పంచాయితీ భవనం

- **రెండు రోజుల్లో మీటర్ ఏర్పాటు చేస్తాం**
- **త్వరలో ప్రారంభిస్తాం : ఎంపీడీవో**

కారేపల్లి, జనవరి28 (మనం న్యూస్) : లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన పరిపాలన భవనాలు అధికారుల అలసత్వంతో అలంకారప్రాయంగా మిగిలిపోతున్నాయి. షెడ్యూల్ తెగ ప్రత్యేక నిధులతో గత ప్రభుత్వం మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేసింది. వీటిలో ప్రధానంగా మూడు మాత్రమే పూర్తైనాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బజ్యాతండ పంచాయతీ భవనం ప్రారంభించగా, మండల పరిధిలోని గాదెపాడు గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభానికి నోచుకోలేదు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గాదేపాడు గ్రామపంచాయతీ భవనం 20 లక్షల రూపాయల షెడ్యూల్ తెగ ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు పనులన్నీ పూర్తి చేసి నెలలు గడుస్తున్నా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో భవనం ప్రారంభం కాకుండా అలాగే ఉండిపోయింది. దీంతో ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో కనిపిస్తుంది. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రధాన రహదారి నుంచి దూరంగా ఉండటంతో ప్రత్యేకంగా స్తంభాలు వేసి పంచాయతీ భవనం వరకు విద్యుత్తులైన ఏర్పాటు చేశారు. భవనానికి అవసరమైన మీటర్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవనం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. దీనికి సంబంధించి గుత్తేదారును వివరణ కోరగా పంచాయతీ భవనం పూర్తిగా అయిపోయిందని అధికారులకు అప్పగించడం కూడా జరిగిందని పేర్కొన్నారు. దీనిపై ఎంపీడీవో సురేందర్ ను వివరణ కోరగా భవనం పూర్తైన మాట వాస్తవమేనని ఇటీవల కాలంలోనే స్తంభాలు వేసి విద్యుత్తు లైను ఏర్పాటు చేశామన్నారు. మీటర్ ఏర్పాటుకు సంబంధించి స్థానిక కార్యదర్శి, చీమలపాడు విద్యుత్ శాఖ అధికారితో మాట్లాడడం జరిగిందని రెండు రోజులలో మీటర్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. భవనం పూర్తయిన వెంటనే వైరా శాసనసభ్యులు దృష్టికి తీసుకుని వెళ్లి సాధ్యమైనంత త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ

- **రైతులకు,ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ప్రణవ్ సూచన.**

జమ్మికుంట,జనవరి28(మనం న్యూస్):ఎప్పుడు ఎప్పుడా అనీ ఎదురుచూస్తున్నటువంటి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆసియా లో రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి,డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్,నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్,ఎగ్గేటి సదానందం,మనుపటి సురేష్,గడ్డం దీక్షిత్,ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ఎండి రషీద్ పాష,కందల తిరుపతి,దొడ్డ శ్యామ్ కుమార్,కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి ప్రణవ్ అభినందనలు తెలియజేశారు. రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని,మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని,మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తా - మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు మరింత సేవ చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు.భాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం,గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కెట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో ఉపాధ్యాయుడైన వేళ..

- **గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన.. ఐటీడీఏ పిఓ**
- **రికార్డులు పరిశీలన.. స్టడీ అవర్ ఉపాధ్యాయులపై ఆగ్రహం...**
- **పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించండి..**
- **అరే వారి గుంపు గిరిజన ప్రాథమిక పాఠశాల తనిఖీ..**
- **విద్యార్థులతో ముచ్చటింపు వారి విద్యాభ్యాసం పరిశీలన..**

కరకగూడెం, జనవరి 28 (మనం న్యూస్): ఎన్నో కార్యక్రమాలతో ఎంతో బిజీగా ఉండే ఐటీడీఏ పీవో బి రాహుల్ ఉపాధ్యాయ అవతారం ఎత్తారు. వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం వట్టం వారి గుంపు గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠాలు చెప్పారు. కరకగూడెం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో ఆకస్మిక తనికె నిర్వహించారు. ఉపాధ్యాయులతో పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు హాజర్ శాతాన్ని, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 20 లక్షల రూపాయలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు, ఐదు లక్షల అంచనా వ్యయంతో మరుగుదొడ్లు టాయిలెట్ల నిర్మాణం చేపడతామని అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సరళమైన పద్ధతిలో ఐటీడీఏ వారి అందించే పుస్తకాలను అర్థమయ్యే విధంగా చెప్పాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండాలని సబ్జెక్టు ఉపాధ్యాయులు స్టడీ అవర్స్ కు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. తెలుగు సోషల్ పరీక్ష పత్రాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల మార్కులను పరిశీలించి సగం మంది ఉత్తీర్ణత సాధించలేదని వారి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావును ఆదేశించారు. విద్యార్థులు మాతో ఒక ఫోటో దిగుతారా అని అడగడంతో విద్యార్థులతో కలిసి ఫోటో దిగి మరల వస్తాను మంచిగా చదువుతారా అని చెప్పటంతో పిల్లలు ఆనందంగా నేను చాలా బాగా చదువుతాం అని చెప్పడంతో విద్యార్థుల విద్య ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు తయారు చేసేందుకు ప్రణాళిక ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ డేవిడ్ రాజు, ఎంఈఓ గడ్డం మంజుల, ఎంపీడీవో దేవ వర కుమార్, కార్యదర్శులు, ఉపాధ్యాయులు విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

బోయిన్ పల్లి, జనవరి 28 (మనం న్యూస్): కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన్పల్లి మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని ఇందిరా గాంధీపై ప్రజానౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఇదేవిధంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డి కమలాకర్ సాయికుమార్ కుంభం సాయి సతీష్ రెడ్డి ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీని దేవతన్నారు !

రాజ్యాంగం రూపొందించిన
అంబేద్కర్ దేవుడైనప్పుడు
స్త్రీని భారత మతతో
పోల్చే భారతావనిలో
స్త్రీకి రక్షణ కరువైందేందుకని !
అర్ధరాత్రి నడిరోడ్డుపై
ఆడది నడిచొచ్చే స్వతంత్రం కావాలని
గాంధీజీ పోరాడినప్పుడు
పట్టపగలే పరువు హత్యల పేరుతో
పగబట్టి ముక్కలు చేస్తున్నారెందుకని !

ఒక చెంపపై కొడితే రెండో చెంప చూపించాలి
అహింస కావాలి హింస వద్దన్నప్పుడు
ఆడదాన్ని బలిపశువునెందుకు చెయ్యాలి !
పుట్టీ పుట్టగానే ఊరి చివరి పొదల్లోనో
చెత్త బుట్టలోనో ఎందుకిసిరేస్తున్నారు !
స్త్రీని దేవతన్నారు నా దేశంలో
అదే స్త్రీని నడిరోడ్డులో
అర్ధనగ్నంగా ఊరేగిస్తున్నారు
సజీవదహనం చేస్తున్నారు
ఎక్కడుంది స్వాతంత్రం ?
ఎప్పుడొస్తుంది స్వతంత్రం ?
మాటలేనా..? గోడలపై రాతలేనా...?

76 వ గణతంత్ర దినోత్సవం
సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం
ఆడదాన్ని అంగాంగ ప్రదర్శన చేస్తున్నాం
రక్షణలేని ఆడబిడ్డలు భరతమాత ముద్దు బిడ్డలు
ఇంకెన్నాళ్లు మాకీ శిక్షలు.. నాపై కక్షలు..

వాసి జ్యోత్స్న
9866843005

ప్రజాస్వామ్య లక్ష్యాల పరిరక్షణలో పత్రికలు !

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతి దినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు.

మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే) నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో హిక్కీస్ బెంగాల్ గెజిట్ అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా 'వాచ్డాగ్' వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన

ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వామ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకులని భావించాలి.

డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టింగ్స్ పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టివీ చానెల్స్ 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి. వేగవంతమైన డిజిటల్ నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది.

(29 జనవరి భారతీయ వార్తాపత్రికల దినోత్సవం)

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

రాజ్యాంగాని కాపాడుకోవల్సింది మనమే

భారత రాజ్యాంగానికి 75 వసంతాలు నిండినాయి. రాజ్యాంగం అంటే కేవలం దేశ పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమాహారం కాదు!. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలు మూల స్తంభాలుగా దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించి సమున్నత ఆశయంతో కూడుకుంది. అలా 75 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరి జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉంది మన రాజ్యాంగం.. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగం నుంచి సంక్రమించినవే. వ్యక్తి నిరక్షరాస్యుడు కానీ, విద్యాధికుడు కానీ, కూటికి లేని నిరుపేద గానీ, ధనవంతులు కానీ అందరూ రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగిస్తున్న వారే. చట్టం ముందు అందరూ సమానులే. కూటికి లేని వారు కుబేరులు ఒకే వరుసలో నిల్చొని ఓటు వేస్తున్నారన్నా, ఇష్టం వచ్చిన మతాన్ని అనుసరిస్తున్నారన్నా, స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నారన్నా, వివక్ష లేకుండా చదువుకో గలుగుతున్నారన్నా.. మెరుగైన జీవనం జన్మ హక్కుగా మారిందన్నా ఇదంతా ముమ్మాటికీ మన రాజ్యాంగం పుణ్యమే. ప్రపంచంలో నాగరిక దేశాలమని తమకు తామే కితాబులిచ్చుకున్న అమెరికా, బ్రిటన్ లు కూడా వివక్ష లేకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించలేదు. కానీ భారత రాజ్యాంగం మాత్రం స్వాతంత్ర్యం పొందిన వెంటనే కులం, మతం, లింగభేదం, చదువు, ధనిక-పేద లాంటి వివక్ష లేకుండా వయోజనులందరికీ సార్వజనీన ఓటుహక్కు కల్పించింది. మనలాగే వలస పాలనలో మగ్గి, స్వాతంత్ర్యం పొంది ప్రజాస్వామ్య బాట పట్టిన అనేక దేశాలు కాలక్రమంలో నిర్వీర్యమయ్యాయి. నియంతృత్వం లోకో సైనిక పాలనలోకో వెళ్లిపోయాయి. ప్రపం చంలో ఎక్కడా లేనన్ని భాషలు, సంప్రదాయాలు, భిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశ విభజన అల్లకల్లోల పరిస్థితులు, అస్తవ్యస్త ఆర్థిక స్థితిగతుల్లోనూ.. పొరుగు దేశాలతో ప్రత్యక్ష పరోక్షయుద్ధాలు అంతర్గత ఎమర్జెన్సీలా మారిన ఈశాన్య రాష్ట్రాలు, పంజాబ్, కాశ్మీరులో పెచ్చరిల్లిన ఉగ్రవాదం! ఇలా విదేశీ శత్రువులు స్వదేశీ సంక్షోభాలు ఎన్ని ఎదురైనా భారత్ లో ప్రజాస్వామ్యం నిలబడటమే కాదు బలపడింది. కారణం మన రాజ్యాంగం జాతిని ఐక్యంగా నిలిపి దేశంగా కలిపి ఉంచుతున్న రక్షాబంధన్ మన రాజ్యాంగం.

భారత రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ గా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిన పేరు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అపార మేధోసంపత్తి, దార్శనికతతో రాజ్యాంగానికి ఆత్మగా, ప్రజలకు పౌర హక్కులు ప్రసాదించిన మహానుభావుడు. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి, స్వశక్తితో ఎదిగి తాను ఆర్జించిన జ్ఞానాన్ని దేశ పౌరుల అభ్యున్నతి కోసం ధార పోసిన ప్రజాస్వామ్యవాది. ప్రాథమిక హక్కులతో ప్రజలకు శాశ్వత రక్షణను కల్పించారు. సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించారు. పౌరులకు విస్తృత స్థాయిలో వ్యక్తిగత స్వేచ్ఛ ప్రసాదించారు. సామాజిక రుగ్మతులను నిర్మొహమాటంగా విమర్శించిన ధైర్యశాలి. భవిష్యత్తులో రాజ్యాంగానికి వచ్చే ప్రమాదాలను ఆనాడే గ్రహించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని ఆనాడే హెచ్చరించారు.



ప్రజాస్వామ్య మూలాలను పరిరక్షించుకోవడానికి ఏం చేయాలో! ఏం చేయకూడదో? రాజ్యాంగ సభలో దిశా నిర్దేశం చేశారు. దేశం ముఖ్యమా.. నమ్మిన మత విశ్వాసాలు, సిద్ధాంతాలు ముఖ్యమా అన్న విషయాన్ని భారతీయులు తెలుసుకోవాలన్నారు. దాన్ని బట్టి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. రాజకీయ పార్టీలు దేశం కంటే తమ సిద్ధాంతాలకు ప్రాధాన్యమిస్తే మాత్రం మళ్లీ మనం స్వాతంత్రాన్ని కోల్పోవడం ఖాయం. అలా జరగనివ్వవద్దు. దేశం కోసం చివరి రక్తబొట్టు కూడా ధారపోయడానికి జాతి సిద్ధంగా ఉండాలన్నాడు. సామాజిక ఆర్థిక లక్ష్యాలను సాధించుకోవడానికి రాజ్యాంగ పద్ధతులను మాత్రమే అనుసరించండి. పౌరహక్కుల ఉల్లంఘన, సహాయ నిరాకరణ లాంటి విప్లవ పద్ధతులను తక్షణం విడనాడండి. వీటిని ఎంత తొందరగా త్యజిస్తే మనకు అంత మేలు. దేశానికి జీవితాంతం సేవలందించిన గొప్ప వ్యక్తులకు కృతజ్ఞత చూపించండి. తప్పులేదు. కానీ అభిమానానికి హద్దులు ఉంటాయని గుర్తించండి. వ్యక్తి ఆరాధన విషయంలో అప్రమత్తంగా ఉండండి. మతంలో మోక్ష సాధనకు భక్తి ఓ సాధనం కావచ్చు.. రాజకీయాల్లో అదే భక్తి పతనానికి అంతిమంగా నియంతత్వానికి దారితీస్తుందని గుర్తుపెట్టుకోండి అన్నారు. రాజకీయపరంగా సమానత్వం రాజ్యాంగం ఇచ్చింది. ప్రతి ఓటుకు సమాన విలువ ఉంది. సామాజిక ఆర్థిక అంశాల్లో మాత్రం ఈ సమానత్వం లేదు. ఒక మనిషికి ఒక్కటే విలువ అన్న సూత్రాన్ని మనమంతా నిరాకరిస్తున్నాం. ఈ వైరుధ్యాన్ని రూపుమాపాలి. లేకపోతే ఈ అసమానతలతో నష్టపోతున్న వారంతా తిరగబడతారన్నారు. ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని కూల్చివేస్తారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కలిపి చూడండి. వీటిని విడదీస్తే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం. సమానత్వం నుంచి స్వేచ్ఛను విడదీయలేము. అలాగే స్వేచ్ఛ నుంచి సమానత్వం కూడా.. ఇవి విడివిడిగా ఉంటే అందరిపై కొందరు ఆధిపత్యం చెలాయిస్తారు. ఎన్నికల్లో ఒకే పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీనిస్తే నియంతృత్వానికి దారులు తెరుచుకొనే ప్రమాదం ఉంది. మన బాధ్యతలు మర్చిపోవద్దు.. స్వాతంత్రం మనపై పెద్ద బాధ్యతను పెట్టిందనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏ తప్పు జరిగినా ఇక బ్రిటిష్ వాళ్ళను విమర్శించలేం. మనల్ని మనమే నిందించుకోవాలి.

'ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజల చేత నడిచే ప్రభుత్వం' అనే సిద్ధాంతాన్ని ప్రతిష్టించదలచిన మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే.. ఆ దారిలో ఎదురయ్యే దుష్టశక్తులను ఏరిపారేయాలన్నారు. రాజ్యాంగం విఫలమైతే రాజ్యాంగాన్ని విమర్శించవద్దు. దాన్ని అమలు చేసే వారిని నిందించాలన్నారు. దేశానికి గాని, జాతికి గాని సంఖ్యాబలం ఒక్కటే సరిపోదు. ప్రజలు విద్యావంతులై ఆత్మగౌరవంతో విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.. ఏడున్నర దశాబ్దాల రాజ్యాంగ ప్రస్థానంలో దేశ పౌరుల ప్రజాస్వామ్య హక్కులకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం పెను సవాళ్లను ఎదుర్కొంది. పలు పరీక్షలకు గురైంది, అలా రాజ్యాంగ ఘర్షణను కేశవానంద భారతి కేసు(1973) మలుపు తిప్పిందనే చెప్పాలి. భారతదేశ చరిత్రలోనే దీన్నో చరిత్రాత్మక తీర్పుగా న్యాయ కోవిదులు పేర్కొంటారు. ఈ కేసులో 13 మంది న్యాయమూర్తుల ధర్మాసనం.. రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని(బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్) ప్రతిపాదించింది. ఈ సూత్రం ప్రకంపనలు సృష్టించిందనే చెప్పాలి. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అధికరణాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంటూనే.. మౌలిక స్వరూపాన్ని మార్చకూడదంటూ కట్టడి చేసింది. అయితే సంక్షోభం ఎదురైన ప్రతిసారి తన మూలాల సహాయంతో మరింత బలోపేతం అవుతూనే ఉంది. నేటి పాలకుల పాలనా విధానాలలో నియంతృత్వం, అధికార దుర్వినియోగం, రాజ్యాంగబద్ధ పాలనను చేయకపోవడం మూలంగా ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించబడలేదు. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రాజ్యాంగంపై నెపం మోపడం మంచిది కాదు. రాజ్యాంగ బద్ధ పాలనే ముమ్మాటికీ మనదేశానికి శ్రేయస్కరం.

- మేకిరి దామోదర్
9573666650

పోరు క్షిపణి చాకలి ఐలమ్మ !

ఉద్యమ కెరటం
అభ్యుదయ కిరణం
తెలంగాణ 'వీర' కిశోరం
ఆమె ...చాకలి అయిలమ్మ
ఓ(పో)రుగల్లు గడ్డపై పుట్టి
విప్లవాల 'బాట' పట్టింది
అనాది 'ఆధిపత్యం' మీద ...
ఆయుదం ఎక్కుపెట్టింది
తరాల 'నిరంకుశం' మీద ...
ధిక్కార కత్తులు జులిపించింది
పెత్తందారీ 'వ్యవస్థ' మీద ...
తిరుగుబాటు 'బౌటా' ఎగరేసింది
భూమి, భుక్తి ,దాస్య విముక్తికి
సమర శంఖారావం పూరించింది
దున్నే వాడిదే భూమి నినాదంగా
రైతాంగ సాయుధ 'పోరు' సాగించింది
రైతు కూలీలను ఏకం చేసి ...
ఎర్ర జెండా నీడన నడిపించింది
సమర సివంగిలా గర్జిస్తూ
దేశ ముఖ్ ల తరిమి కొట్టింది
మాటల క్షిపణి పేల్చి ...
రజాకార్ల గుండెల్లో గుబులు రేపింది
అరివీర భయంకర రూపునెత్తి ...
భూస్వాముల ఉప్పు పాతరేసింది
గడీల దోపిడీ పాలన సమాధి చేసింది
ఆ సమర 'స్ఫూర్తి' జన పెదాలపై
విప్లవ గీతమై పల్లవిస్తుంటుంది
ఆ శౌర్య 'కీర్తి' తెలంగాణ పల్లెలో ..
అరుణ పతాకమై రెపరెపలాడుతోంది
ధీర వనిత చాకలి ఐలమ్మకు పోరు దండాలు

- కోడిగూటి తిరుపతి
9573929493

సంతోషంగా ఉండాలంటే

నే నెప్పుడూ సంతోషంగా
ఉంటూంటాను,
ఎందుకో మీకు తెలుసా?
ఎందుకంటే ఎప్పుడూ
ఎవరినుండీ నేనేమీ ఆశించను,
ఆశల పెద్ద అంచనా లెప్పుడూ
మనను బాధపెట్టేవే!
జీవితం చిన్నది,
కనుక జీవితాన్ని ప్రేమించు,
ఎప్పుడూ సంతోషంగా ఉండు,
చిరునవ్వు చిలికిస్తూ ఉండు,
నీ జీవితాన్ని (ప్రతిక్షణం
నీ అనుభూతితో) జీవించు!
మాట్లాడే ముందు నీవు-
(శ్రద్ధగా)వినడం నేర్వు!
వ్రాసే ముందు నీవు-
(సునిశితంగా) ఆలోచించు!
ద్వేషించేకన్నా ముందు నీవు-
(నిష్కల్మషంగా) ప్రేమించు!
వ్యయంచేసే ముందు నీవు-
సంపాదించు!
ప్రార్థనచేసే ముందు నీవు-
ఇతరుల క్షమించడం నేర్వు!
పరులను బాధపెట్టే ముందు
నీవు-
అటువంటి బాధనే
నీకు అన్వయించుకుని చూడు!
(గొప్ప ఆశయాలను,పనులను)
వదులుకునే ముందు నీవు-
(వాటి సాధనకు)ప్రయత్నించు!
మరణించేకన్నా ముందు నీవు-
(పదిమంది మెచ్చుకునేలా)
సార్థకంగా జీవించు!!!
ఆంగ్లమూలం:
షేక్స్పియర్, స్వేచ్ఛానువాదం:

- 'రఘువర్మ'
9290093933

ఆరోగ్యానికి శాకాహారమే మేలు

మనిషి ఆరోగ్యానికి శాకాహారమే మేలు చేస్తుంది.అనారోగ్యానికి గురికాకుండా ఉండాలంటే మనం తినే ఆహారంలో అధిక శాతం శాకాహారమే ఉం డాలి. ప్రాచీనకాలం నుంచి నేటి వరకు శాకాహారమే ఎక్కువమంది ఇష్టపడుతున్నారంటే శాకాహారంతో ఆర్యో గానికి ఎన్ని లాభాలున్నాయూ అర్థమవుతుంది. వైద్యులు నయంచేయని జబ్బులు కూడా శాకాహారం తింటే నయమవుతాయి.అందుకే శాకాహారం మానవ జీవితంతో పెనవేసుకుపోయింది. అందుకే అక్టోబర్ ఒకటిన ''వెజిటేరియన్ డే''గా జరుపుకుంటున్నారు. సంప్రదాయ ఆహారంలో శాకాహారమే ఎక్కువ. సహజంగానే ప్రకృతి లో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో అధిక ప్రయోజనాలున్నాయి. నగరంలో ఇప్పుడిపుడే శాకాహారంపై పెరుగుతుంది. విదేశాల మాదిరి మనం పూర్తిగా మాంసాహారులం కాకపోయినప్పటికీ ఆరోగ్యంపై శ్రద్ధతో శాకాహారం వైపు రానురాను చాలామంది మొగ్గు చూపుతున్నారు. మారిన జీవనశైలి నేపథ్యంలో ఆహార నియమాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. తినేది శాకాహారమైనా రోజూ వైవిధ్యం ఉండాలి.

శాకాహారం తక్కువ ఖర్చుతో కూడుకున్నది: మాంసాహారం కన్నా శాకాహారానికి చాలా తక్కువ ఖర్చవుతుంది. తొందరగా జీర్ణమవుతుంది. ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి.మనిషి పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే అతడు తప్పకుండా శాకాహారియై ఉండాలని పెద్దలు చెబుతున్నారు.

1. ఉదయం: ఉదయం లేచి అల్పాహారం తీసుకోవాలి. ఇందులో విటమిన్ బి ఎక్కువగా ఉన్న పదార్థాలైతే మేలు. ఇవి మెదడుకు అదనపు శక్తినిస్తాయి. పొట్టుతో కూడిన పదార్థాలతో తయారైన ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవాలి. ఇడ్లీ, పెసరట్టు, గోధుమ ఉక్మా, రొట్టెలు, దోశ, బ్రెడ్, జొన్న వంటివి ఎంపిక చేసుకోవాలి. ఖనిజ లవణాలున్న యాపిల్స్, నారింజ, క్యారెట్, బాదం, పిస్తా తీసుకోవచ్చు

2. మధ్యాహ్నం: అన్నం, గోధుమ రొట్టెలు తీసుకోవాలి. ఐరన్ కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారాన్ని తినాలి. కూరల్లో పాలకూర, ఆకుపచ్చటి కూరగాయలు తినాలి.వీటిలో ఏకాగ్రతకు అవసరమైన పోషకాలు ఎక్కువగా ఉంటాయి.

3. సాయంత్రం: ఫలాల్లో బీటా కెరోటిన్ నిండుగా

ఉంటుంది. సాయంత్రం వేళ ఫలాలను అల్పాహారంగా తీసుకోవాలి. పండ్లతో పాటు ప్రొటీన్లు అధికంగా ఉండే పల్లీ పట్టీలు తినచ్చు.పండ్ల రసాలు తాగవచ్చు. జీర్ణశక్తిని, రోగ నిరోధక శక్తిని పెంచడంలో పండ్ల రసాలు తొందరగా పనిచేస్తాయి.

4. రాత్రి: బియ్యం, పప్పు ధాన్యాలతోపాటు ఆకు కూరలు తీసుకోవాలి. భోజనానికి నాలుగు గంటల వ్యత్యాసముండాలి. తేలికపాటి ఆహారం తీసుకోవాలి. పగలు కంటే రాత్రిపూట జీర్ణక్రియలు ఆలస్యంగా జరుగుతాయి.ఆహార నియమాలు పాటిస్తే మనిషికి ఎలాంటి జబ్బులు రావు.

1. మొక్కల నుంచి వచ్చే కాయగూరలు, పాల నుంచి వచ్చే పదార్థాలు తీసుకోంటారు. ల్యాక్టో ఓవో వెజిలేరియన్లు. 2. గుడ్డు తప్ప మిగతా అన్ని పదార్థాలు తీసుకొంటారు. ల్యాక్టో వెజిటేరియన్లు. 3. మొక్కల నుంచి వచ్చే పదార్థాలను మాత్రమే తీసుకోంటారు. పాలనుంచి వచ్చే మజ్జిగ, నెయ్యి. కూడా ముట్టరు. వెగన్స్ వెజిటేరియన్లు.

1.మొక్కల నుంచి వచ్చే ఆహారం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లలో విటమిన్స్, మినరల్స్, యాంటి ఆక్సిండెంట్స్ అధికంగా ఉంటాయి. వీటిలో మిటమిన్ సి, ఎ పుష్కలంగా లభిస్తుంది. శరీరానికి రోగ నిరోధక శక్తిని అందించే న్యూట్రియన్లు ఉంటాయి.

2. వీటిలో మరో ప్రయోజనం తక్కువ కేలరీలు. తీసుకునే ఆహారాన్ని బట్టి ఇది ఆధారపడి ఉంటుంది. పండ్లలో సహజంగానే ఇది తక్కువ వాటిని అటాగే తినగలుగుతాం. కూరగాయల్లో కొన్నింటిని పచ్చిగా తినగలం, మిగతావి వండి తినాల్సిందే. వండే విధానాన్ని బట్టి క్యాలరీల పరిమాణం మారుతుంది.

3. మరో ప్రయోజనం తక్కువ కొవ్వు. రక్తపోటు ఉన్న వారికి శాకాహారం మేలు. పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పొట్టకు మంచిది. కడుపు శుభ్రంగా ఉంటుంది. క్యాన్సర్, గుండె పోటుతో బాధపడే వారికి మేలు. రోగ నిరోధక శక్తి శాకాహారంతో పెరుగుతుంది. వెజిటేరియన్ జూస్ : కూరగాయల రసాలు ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. వైద్యులు రోగులకు ఎక్కువగా వెజి టేరియన్ జూస్ తాగాలని సలహా ఇస్తారు. జూస్ బాటల్స్ అందుబాటులో ఉన్నాయి.

మాంసాహారులుగా ఉన్న చాలా మంది ఇప్పుడిపుడే పూర్తిగా శాకాహారులుగా మారుతున్నారు. మాంసాహారం వల్లన శరీరంలో కొవ్వు ఎక్కువగా పెరగడంతో తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నారు. వైద్యులు సలహాల మేరకు నేడు చాలా మంది శాకాహారం తింటున్నారు.శరీరం లో రోగ నిరోధక శక్తి బాగా పెంచుకోవాలంటె శాకహారమె మేలు.కరొనా ని వెల్లగొట్టడానికి శాకహారము నిత్యం తీసుకుని ఆరోగ్యం గా వుందాం.

- రావుల రాజేశ్
7780185674

మానవాళికి పొంచి వున్న జల సంక్షోభం

జలమే జీవనాధారం మరియు జీవాధారం అన్నది నానుడి, కానీ మన దేశం లో మంచి నీటి సంక్షోభం రోజు రోజుకూ తీవ్రతరం అవడం, రానున్న కాలంలో త్రాగడానికి గుక్కెడు నీళ్ళు దొరుకుతాయా అన్న ప్రశ్నకు కాదు అనే సమాధానం వస్తుంది. 2040 వ సంవత్సరానికల్లా త్రాగు నీటికి తీవ్ర కరువు ఏర్పడుతుందని ఎన్నో అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.ఇప్పటికే ప్రభుత్వాలు కొన్ని కోట్ల మంది ఆవాసముంటున్న మన దేశం లో త్రాగు నీరందించడానికి పెను భారాన్ని మోయలేక మోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు వెలువరించిన నివేదికలో ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగి వున్న భారత్ జల వనరులలో నాలుగు శాతం మాత్రమే వుందని, 133 మంది కోట్ల భారతీయులలో 78 శాతం మందికి భారత ప్రభుత్వం సరైన త్రాగు నీరు అందించలేకపోతొందని చేదు నిజాలు వెల్లడించింది. వర్షా భావం,సరైన ప్రణాళికలు లేకపోవడం,రోజు రోజుకూ అనూహ్యం గా పెరిగిపోతున్న జనాభా, జల సంరక్షణ పట్ల బాధ్యతా రాహిత్యం తో నీటి వనరులను ఎడా పెడా వాడెయ్యడం,పట్టణాలలో ఒక నియంత్రణా అనేది లేకుండా భూగర్భ జలాలను ఇష్టా రాజ్యం గా తోడేయ్యడం,వాల్టా చట్టానికి తూట్లు పొడిచి అడుగు అడుగుకూ బోర్లను వేసెయ్యడం వలన నీటి ఎద్దడి సమస్య ఎక్కువౌతొంది. పర్యావరణ , అడవులను విచక్షణా రహితంగా నరికెయ్యడం,అభివృద్ధి పేరిట పచ్చదన్నాని హరించి వెయ్యడం వలన వాతావరణం లో అనూహ్యమైన మార్పులు సంభవించి సరిగ్గా వర్షాలు పడడం లేదు. తత్ఫలితం గా ఉపరితల జల వనరులు అయిన నదులు, చెరువులు ఎండిపోవడం తో ప్రజలు త్రాగునీటి కోసం భూగర్భ జలాలను ఆశ్రయించి ఎడా పెడా తోడెయ్యడం తో అవి కుడా అడుగంటిపోయే ప్రమాదకర పరిస్థితులు రావడం నిస్సందేహం గా మానవ తప్పిదమే అని చెప్పవచ్చు. వ్యవస

ఈ నెల 29 నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

● కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 28 (మనం న్యూస్): జిల్లాలో ఈ నెల 29వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 29న ఉదయం 10 గంల నుండి

మధ్యాహ్నం 1 గంల వరకు ఎతిక్స్ హ్యూమన్ వాల్యూస్ (బాగ్గ్ స్టూడెంట్సు మాత్రమే), 30వ తేదీన ఉదయం 10 గంల

నుండి మధ్యాహ్నం 1 గంల వరకు పర్యావరణ విద్య, 31వ తేదీన ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 1వ తేదీన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ అంశాలలో క్వాలిఫైయింగ్ పరీక్షలు, 3వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఉదయం 9 గంల నుండి మధ్యాహ్నం 12 గంల

వరకు, మధ్యాహ్నం 2 గంల నుండి సాయంత్రం 5 గంల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు ప్రభుత్వ జూనియర్ (10), సాంఘిక సంక్షేమ (4),

వెనుకబడిన తరగతుల సంక్షేమ (2), మైనార్టీ సంక్షేమ (2), కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు (3), ఆదర్శ పాఠశాల / జూనియర్ కళాశాలలు (5), టి.జి.ఆర్.జె.సి. (1), ప్రైవేట్ అన్ఎయిడెడ్ (12) మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎం.పి.సి. + బి.పి.సి. విద్యార్థులు 3 వేల 850 మంది, ఒకేషనల్ 1 వేయి 936 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో బస్సులు నడపాలని, బి.ఎస్.ఎన్.ఎల్. ఆధ్వర్యంలో అంతరాయం లేకుండా ఇంటర్నెట్తో పాటు పారిశుద్ధ్యం, త్రాగునీరు, అత్యవసర వైద్య సేవలు, బందోబస్తు ఇతర సంబంధిత శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, బి.ఎస్.ఎన్.ఎల్. జె.టి.ఓ. కె.రాజేష్, విద్యుత్ శాఖ అధికారి ఎన్. సాయికృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ డి.సి.ఓ. కోల నాగేశ్వర్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు 'దిశ' శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 28 (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దిశ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ సప్తగిరి కాలనీలోని కస్తూరిబా బాలికల పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ పాఠశాలలో దిశ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని కస్తూరిబా పాఠశాలల్లో 7, 8, 9 తరగతుకు చదువుతున్న బాలికలకు దిశ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 46 మంది టీమ్ నెంబర్లు శిక్షణ ఇస్తున్నారని అన్నారు.బాలికలకు జీవితంలో ఉపయోగపడే ఎన్నో

అంశాలు ఈ శిక్షణ కార్యక్రమంలో ఉంటాయని తెలిపారు. బాలికల హక్కులు, స్వీయ రక్షణ, ఉన్నత చదువులకు ఎంచుకోవాల్సిన మార్గాలు తదితర అంశాల గురించిన శిక్షణ ఉంటుందన్నారు. ధైర్యంగా సరైన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలని బాలికలకు సూచించారు. పోషకాహారం తీసుకోవాలని, చదువులో మంచి ఫలితాలు సాధించి తోటి బాలికలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ప్రిన్సిపల్ పుష్పారాణి పాల్గొన్నారు

గద్దర్‌ను విమర్శించే అర్హత బండి సంజయ్‌కి లేదు

● గద్దర్ పై అనుచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం

● అంబేద్కర్, ఐక్య ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

లక్షెట్టిపేట, జనవరి 28 (మనం న్యూస్): కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని

అంబేద్కర్, ఐక్య ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరం వద్ద దివంగత గద్దర్ పై సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. ఇటీవల పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డ్స్ కేటాయింపులో గద్దర్ కు జరిగిన అవమానం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ముల్కల రాందాస్ మాట్లాడుతూ గద్దర్ గురించి హద్దులు దాటి మంత్రి హోదాలో ఉన్నటువంటి వ్యక్తి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. గద్దర్ ను విమర్శించే స్థాయి సంజయ్ కి లేదన్నారు. ప్రజా ఉద్యమాల నేత అయినటువంటి గద్దర్ ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ బ్రతికే ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డ్స్ కోసం గద్దర్ పేరును ప్రతిపాదిస్తే బీజేపీ కి ఎందుకు నచ్చడం లేదో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యంగా దళిత, బహుజన వర్గాలను కించపరిచే వ్యక్తులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చాతరాజు రాజన్న మాట్లాడుతూ ఒకప్పుడు బీజేపీ నాయకులే గద్దర్ సేవలను కొనియాడి నేడు అవమానించడం వారి అజ్ఞానాన్ని సూచిస్తుందన్నారు. ఆర్ ఎస్ ఎస్ భావజాలంతో బీజేపీ నాయకులు ప్రజా గాయకుని గురించి అవమానకరంగా మాట్లాడితే సహించేదిలేదన్నారు. పోలీస్ లను, బీజేపీ కార్యకర్తలను చంపినట్లు ఆరోపించడం తగదన్నారు. తెలంగాణ ఉద్యమంతో పాటు ఎన్నో ఉద్యమాల కోసం జీవితాన్ని త్యాగం చేసి, ప్రజల కోసం గద్దర్ జీవించినట్లు వివరించారు. గద్దర్ పట్ల తప్పుడు మాటలు మాట్లాడవద్దని సంజయ్ కి హితవు పలికారు. అనంతరం ప్రజా సంఘాల ప్రతినిధి కళ్యాణం రవి మాట్లాడుతూ ప్రజా నౌకగా ప్రసిద్ధి చెంది, సామాజిక మహనీయునిగా వెలుగొందిన గద్దర్ పై లేనిపోని ఆరోపణలు చేయడం బండి సంజయ్ పదవికి అనర్హతగా భావిస్తున్నామన్నారు. బూట్లు మోసి పదవి తెచ్చుకున్న బండి సంజయ్ కి ప్రజల కోసం జీవించినటువంటి గద్దర్ విలువ తెలియదన్నారు. ఆర్ ఎస్ ఎస్ భావజాలంతో పని చేస్తున్న బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దళిత, బహుజన సమాజంపై బండి సంజయ్ వ్యాఖ్యల్ని దాడిగా భావిస్తున్నామన్నారు. వెంటనే సంజయ్ మాటలను వెనక్కి తీసుకుని గద్దర్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి భైరం రవి, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, చిప్పకుర్తి నారాయణ, ఐక్య ప్రజా సంఘాల ప్రతినిధి హనుమండ్ల శంకర్, మాజీ మండలాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పెండెం సత్తన్న, ప్రేమ్ సాగర్, చుంచు రమేష్, తొగరు ప్రభాకర్, గుత్తికొండ శ్రీధర్, దుర్గయ్య, చిన్నయ్య, వెంకటేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీకి తాడికల్ విద్యార్థులుఎంపిక

శంకరపట్నం,జనవరి 28 (మనం న్యూస్): ఈనెల 29 నుంచి 31 వరకు మెదక్ జిల్లా తూప్రాన్ లో 68వ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ 14 విభాగంలో సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు తాడికల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జస్వంత్, లోకేష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు.

వీరి ఎంపిక పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం దినకర్,రజిని,వెంకట్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, శెంకర్,జాబీనా, రేష్మ, విజయ,స్వప్న,శారద మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొరమీ మాధవి అభినందించారు.

ప్రతి పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తాం..

● బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్

జమ్మికుంట,జనవరి28 (మనం న్యూస్): గ్రామ గ్రామాన సంస్థగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బీసీ ఆజాది ఫెడరేషన్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు గా కనగర్తి గ్రామానికి చెందిన

మరబోయిన అంజి యాదవ్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52%నికి పైగ ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు, బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలకమరి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జమ్మికుంట మండల అధ్యక్షులు వేల్పుల చంద్ యాదవ్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు అన్నబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట, జనవరి28(మనం న్యూస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అహంకార పూరిత మాటల్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు.జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు.మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని ఉగ్రవాదితో పోల్చడంపై బండి సంజయ్ వాఖ్యలను జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం నీతిమాలిన చర్య అని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామని

తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వమని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నామని అన్నారు.

అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే, మీ బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు హంతకుడు బిజెపి భావాజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం జరిగిందని తెలిపారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించారు. అలాంటి వాగేయకారుడైన గద్దర్ ని మీరు అవహేళన చేయడం ఏమాత్రం సరికాదని మీరిచ్చే అవార్డులు రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని అన్నారు.

వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని కొనియాడారు. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏం నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేక అవాకులు - చేవాకులు మాట్లాడుతున్నావని, నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని, ఇలాగే కొనసాగితే ఖబర్దార్ బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్ల మీద తిరగనియ్యమని, ఎక్కడికక్కడ సంజయ్ ని అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో; యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

జైపూర్, జనవరి 28 (మనం న్యూస్): జిల్లాలోని విస్తరించి ఉన్న అడవులు, ప్లాంటేషన్ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ఇందుకు తమ పూర్తి సహకారంఅందిస్తామని జిల్లా అగ్నిమాపక అధికారి (డి.ఎఫ్.ఓ) భగవాన్ రెడ్డి అన్నారు.మంగళవారం జైపూర్ అటవీప్రాంతం లోని వాచ్ టవర్ వద్ద అటవీశాఖ,అగ్నిమాపకశాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజన్ లు, తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టి జి ఎఫ్ డి సి) చెందిన సిబ్బందికి అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల ,చెన్నూర్ డివిజన్ ల అటవీ అధికారి కె. సర్వేశ్వర్ తో కలసి జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ వారికి తమ పూర్తి సహకారం అందిస్తూ అడవుల రక్షణకు పాటు పడతామన్నారు.అటవీ డివిజన్ అధికారి సర్వేశ్వర్ మాట్లాడుతూ అటవీ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది అందరూ ఇప్పటినుంచి వేసవి కాలం ముగిసే వరకు అడవులు కాలకుండా నివారణ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయం లో సిబ్బంది తీసుకోవాల్సిన పలు జాగ్రత్త లు వివరించారు. ఆ ప్రదేశం లో ఒక చోట నిప్పు అంటించి దానిని ఎలా ఆర్పాలో వివరించారు. ఈ కార్యక్రమం లో రేంజ్ అధికారులు రత్నాకర్ రావ్ (మంచిర్యాల),శివకుమార్ (చెన్నూర్),సదానందం (కోటపల్లి),అప్పలకొండ (నీల్వాయి),కె. అనిత (దేవాపూర్),సుభాష్ (లక్సటిపేట),టి.జి. ఎఫ్.డి.సి మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, మంచిర్యాల ఫైర్ స్టేషన్ అధికారి రమేష్ బాబు, అటవీ, అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య శిబిరం

జమ్మికుంట,జనవరి28(మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతిగృహం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వసతి గృహంలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధి మీద వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ డిసీజెస్ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది,చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థినులకు మందులు అందజేశారు.ఈ వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ చందన హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌందర్య,సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ ఆరోగ్య శాఖ సిబ్బంది సాజిదా,రామకృష్ణ, నరేందర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఛైర్మెన్‌గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజేశ్వరరావు

● శాలువా కప్పి ఘనంగా సన్మానించిన స్థానిక ప్రజలు

జమ్మికుంట, జనవరి 28(మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక

ముద్ర వేసుకున్న తక్కల్లపెల్లి రాజేశ్వరరావు ను మంగళవారం తన నివాసంలో ప్రజలు, సన్నిహితులు,అభిమానులు, పలు వార్డుల పెద్దమనుషులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చైర్మెన్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు.పట్టణంలోని ముప్పై వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఐదు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఎంతో సేవ చేశారాని ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపతి సంతోష్, నరసన్న, రాజగోపాల్, సతీష్, చందు, రమేష్,ఋషి, సాగర్, సంపత్,గంగన్న,అశోక్, కిరణ్,చారి,రమేష్,జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య,చిరంజీవి,రవి, మహేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

గంగాధర, జనవరి 28(మనం న్యూస్)గంగాధర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మధురానగర్ లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో రెండవ స్థానంలో నిలిచిన గంగాధర జట్టును మున్నూరు కాపు

సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో గంగాధర ద్వితీయ స్థానంలో నిలిచింది.

భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణించాలని క్రీడాకారులకు సంఘం సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మడ్లపల్లి శ్రీనివాస్, సంఘం సభ్యులు సత్తు కనకయ్య, వైద భూపతి, వేముల భాస్కర్, వేముల అంజి, తూము నారాయణ, పెరుక శంకర్, తూము మల్లారెడ్డి, పెంచాల చందు, తూము తిరుపతి, పెరుక గవాస్కర్, తూము రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తేనే ఏ ప్రమాదం జరగదు

- ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిజ్ఞ
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

జహీరాబాద్, జనవరి 28 (మనం న్యూస్ ప్రతినిధి): రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అవగాహన కల్పించారు. జహీరాబాద్ పట్టణ,పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించి, వాహనం చోదకులు తీసుకో వలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఎన్-కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత,వాహనం చోదకులు తీసుకో వలసిన జాగ్రత్తలపై నిర్వహించిన సదస్సులో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాల నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. చిన్న, చిన్న నిర్లక్ష్యమైన తప్పిదాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల బారినపడి, విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కుటుంబ యజమాని ప్రాణం కోల్పోతే ఆ కుటుంబ పోషణ భారమై అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోందని ఆయన గుర్తు చేశారు. యువత విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్టు విధిగా ధరించాలని సూచించారు. వాహనాన్ని మితిమీరిన వేగంతో నడపరాదని తెలిపారు. బూస్పీడ్' థ్రిల్లింగ్ గానూ ఉండొచ్చుకాని, మితిమీరిన వేగం ప్రాణాల మీదికి వస్తుందన్న విషయం గుర్తించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోయి, రోడ్డు ప్రమాదాలు జరగటానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదని, ప్రతి ఒక్క విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని ఉండి, తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని

సూచించారు. నూతన ట్రాఫిక్ చట్టాల ప్రకారం మద్యం సేవించి పట్టుబడితే జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి కూడా ప్రత్యేకించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ క్లుప్తంగా వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం మన దేశంలో నిషేదించడం జరిగిందని, మాదక ద్రవ్యాలు దుర్వినియోగాయానికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. మొదట చిన్న,చిన్న సరదాలకు పోయి అదికాస్త వ్యాసనంగా మారే అవకాశం ఉందని, మాదకద్రవ్యాల వినియోగంలో జీవితాలు చిత్తు అవుతాయని గుర్తించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, గంజాయి అక్రమ రవాణా చేసే వారిపై, క్రయ విక్రయదారులపై, సేవించిన వారిపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అలవాటుపడిన నేరస్తులపై పిడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్నిట్లు కాని, వినియోగిస్తు న్నట్లు తెలిస్తే అట్టి వారిపై కేసు నమోదు చేసి,విద్యాసంస్థల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశయాలను అడియాశలు చేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాలు గురించి కూడా ఎస్పీ చెన్నూరి రూపేష్ క్లుప్తంగా వివరించారు. ప్రత్యేకించి ఈ సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలలో జహీరాబాద్ ఒకటని, సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉంటుండడం శోచనీయమన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారన్న విషయం గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వాట్సాప్ వీడియో కాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టని కాల్స్ వస్తే నమ్మరాదన్నారు. బందులు జబ్బుపడ్డారని, మీకు పార్సిల్ వచ్చిందని, అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్లలో సమాచారం అందించాలని, లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ మోసగాళ్లకు వరమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడు తున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల జరుతున్న తీసరును గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురయినట్లైతే వెంటనే గోల్డెన్ అవర్స్ భావించి , 48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ సిఐ ఎస్. శివలింగం, జహీరాబాద్ రూరల్ సిఐ జె. హనుమంతు, జహీరాబాద్ రూరల్ ఎంవిఐ వెంకటయ్య, స్థానిక పోలీసు సబ్-డివిజన్ లోని ఎస్ఐలు కాశీనాథ్, ప్రసాద్ రావు, చల్లా రాజశేఖర్, రాజేందర్ రెడ్డి, సతీష్, నరేష్, నారాయణ, వివిధ విద్యా సంస్థలకు చెందిన యాజమాన్యాలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నంగునూరు, జనవరి 28, మనం న్యూస్: తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి, న్యాయం కోసం పోరాడడానికి ప్రతి ఒక్కరూ చట్టపరమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని డిస్ట్రిక్ లీగల్ అథారిటీ సర్వీసెస్ సెక్రెటరీ స్వాతి రెడ్డి సూచించారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన, ఏ విధమైన ఇబ్బందులకు గురి చేసిన వెంటనే ఎలాంటి

సమస్య ఉన్న పోలీసులను లేదా న్యాయం సేవను సంప్రదించాలని తెలిపారు. మండల పరిధిలోని నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు చట్ట పరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాల పై లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ లీగల్ అథారిటీ సర్వీసెస్ సెక్రెటరీ స్వాతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ హక్కుల గురించి తెలుసుకోవడం వల్ల వారి హక్కులను రక్షించుకోవడానికి ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. చట్టపరమైన అవగాహన ఉన్న వ్యక్తులు తమకు జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడగలరని, చట్టాల గురించి అవగాహన ఉన్న సమాజం శాంతియుతంగా ఉంటుందని అలాగే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని హెచ్చరించారు. సెల్ ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని ఫోన్ కు అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి రూరల్ సీఐ శ్రీనివాస్ విద్యార్థినిలకు వివరించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ క్రమంలో హాస్టల్లో బాత్ రూమ్ లో నిర్వహణ సరిగా లేకపోవడం, డోర్లు విరిగిపోయి ఉండడంతో డిస్ట్రిక్ లీగల్ అథారిటీ సర్వీసెస్ సెక్రెటరీ స్వాతి రెడ్డి హాస్టల్ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ. ఆసిఫ్, మాజీ ఎంపిటిసి బాబు, సీనియర్ న్యాయవాది ఆత్మ రాములు అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గీతంలో కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభం

- నాలుగు రోజుల పాటు కొనసాగనున్న కార్యశాల
- నైపుణ్యాలను పెంపొందించనున్న పరిశ్రమ నిపుణులు

పటాన్‌చెరు, జనవరి 28 (మనం న్యూస్): కంటెంట్ సృష్టి, కమ్యూనికేషన్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న వాతావరణానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా నాలుగు రోజుల 'కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్'ను గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం ప్రారంభించారు. మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం, విద్యార్థుల వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధిలో జీవితకాల పెట్టుబడిగా రూపొందించారు. ఈ వర్క్ షాప్ ను జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ లాంఛనంగా ప్రారంభించి, సాంకేతికత పరిజ్ఞానం యొక్క మార్పుకు అనుగుణంగా, ముఖ్యంగా కంటెంట్ రైటింగ్ వృత్తిపై కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యశాల ప్రాంగణ నియామకాలకు సిద్ధం కావడం గురించి మాత్రమే కాదని, కాలానుగుణంగా అభివృద్ధి చెందడం గురించన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ, కొత్త సాంకేతికతలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. 'మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే ఒక ప్రత్యేక ఆలోచనా విధానాన్ని మీరు అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం' అని ఆమె హితబోధ చేశారు. ఈ కార్యశాల నిరంతర అభ్యాస సంస్కృతిని పెంపొందించడంలో నిర్వాహకుల దూరదృష్టికి నిదర్శనంగా ఆమె అభివర్ణించారు. మొదటి సెషన్ రిసోర్స్ పర్సన్ గా జియో మారియా పాల్గొని, కంటెంట్ రైటింగ్ ప్రాథమిక అంశాలు, కంటెంట్ రకాల, ఎస్ఈవో టెక్నిక్ వంటి కీలక అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. తరువాతి రెండు సెషన్లలో కంటెంట్ కమ్యూనికేషన్, వ్యక్తిగత బ్రాండింగ్ వంటి వాటిని వివరించారు. మరో మూడు రోజులు కొనసాగే ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు పాల్గొని ఆయా అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, మీడియా స్టడీస్ విభాగాధిపతి ఎస్ ఆర్ సంజీవ్ కుమార్ తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కంటెంట్ రైటింగ్ పరిశ్రమ యొక్క సవాళ్లు, అవకాశాలకు సిద్ధం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొంటున్నారు.

శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన హర్షనీయం

- కలెక్టర్ రాహుల్ రాజ్

హైదరాబాద్, జనవరి 28(మనంన్యూస్): శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం శంకరంపేట ఆర్ మండలంలో మోడల్ పాఠశాలలో ఈడె ఫెస్ట్ విద్యా ఉత్సవం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల శంకరంపేట్ (ఆర్) నందు, పిల్లల్లో విద్యా మరియు కళానైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా.విద్యార్థులు తాయారు చేసిన వివిధ ప్రాజెక్టులు, ´మూనాలను పాఠశాల ప్రాంగణంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 250 నమోనాలను ప్రాజెక్టులను ఎంతో ! ఆస్తక్తిగా పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నింస్తూ సామర్థ్యాలను పరీక్షించడం జరిగిందన్నారు . విద్యార్థుల సమాధానాలను వినీ విద్యార్థులను అభినందించమని చెప్పారు. ప్రతి అంశంలో సరికొత్త ఆలోచనతో వారి మేధస్సుకు పదును బెట్టి టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతతో మనకు గుర్తుచేయడం, కొరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ కొత్త ఆలోచనలను ప్రదర్శించేందుకు, ఒకరినొకరు నేర్చుకునేందుకు ఈ ప్రాజెక్టు

వేదిక అవుతుందని, అసలైన ఆలోచనాపరులను తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఉపాధాయుల సమన్వయం విద్యార్థుల ఆసక్తిని చూసి ప్రశంశించడం జరిగిందన్నారు ఆశంతరం పబ్లిక్ పరిక్షలను వ్రాయభోమే 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు త్రగు సూచనలను ఇస్తూ పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కలెక్టర్ బోధన చేసారు. పట్టుదలను పెంచుకోవాలని ఓటమికి క్రుంగి పోరాదని ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ వాణి కుమారి ఎఎపీసీ చేరెకిన్ స్రవంతి, మాజీ సర్పంచులు రాజ్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీకి సాటిలేదు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సిద్దిపేట, జనవరి 28 (మనం న్యూస్ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సాటి లేదని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్, టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. నాలుగు సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ఒకేరోజు అమలు చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం రోజున సిద్దిపేటలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనమైందని, వాటిని ఎదురిస్తూ సీఎం నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని, రైతన్నల సంక్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాకి ఆనంద్, రియాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గయజుద్దీన్, అనిల్, అఖిల్, అహ్మద్, రాకేష్, బైరి సాయి, విజయ్, నజ్జు, ఫయాజ్, అహ్మద్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట అర్బన్, జనవరి 28(మనం న్యూస్): సిద్దిపేట జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు వందశాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమీకృత కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్, షాపు రెంట్లు, ట్రేడ్ లైసెన్స్, ఫీజు, ఇతరత్రా వన్నులు వందశాతం వసూలు చేయాలన్నారు. ఫిబ్రవరి నెల పూర్తి అయ్యే వరకు పన్నుల వసూలు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మున్సిపాలిటీలో పక్కా ప్రణాళికతో మెప్మా అధికారులు, ఇతర సిబ్బంది పని చేయాలన్నారు. రోజువారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్న విధంగా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్ కమీషనర్లు నర్సయ్య, రమేష్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పీడి హనుమంత రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కొండపాక, జనవరి 28(మనం న్యూస్): నిషేధిత గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని కుకునూరుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. కుకునూరు పల్లి మండలంలోని మేదినీ పూర్ గ్రామంలో డైరీ ఫామ్ లో పనిచేస్తున్న బీహార్ కు చెందిన వ్యక్తి మీదినీ పూర్ గ్రామానికి చెందిన కొంతమంది

యువకులకు విక్రయించడానికి వస్తున్నాడనే సమాచారంతో పోలీసులు వలవేసి అతన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన సుధీర్ కుమార్ స్థానికంగా డైరీ ఫామ్ లో పనిచేస్తున్నాడు. సుధీర్ కుమార్ మేదినీ పూర్ గ్రామానికి చెందిన యువకులకు గంజాయి విక్రయించడానికి ప్రయత్ని స్తుండగా కుకునూరుపల్లి ఎస్.ఐ. శ్రీనివాస్ పట్టుకొని మందలించడంతో సుధీర్ కుమార్ తను చేస్తున్న నేరాలు ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ప్రతి క్షణం ప్రణాళికాబద్ధంగా చదవాలి
- జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి
- పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్ష

సిద్దిపేట రూరల్, జనవరి 28 (మనం న్యూస్): త్వరలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సిద్దిపేట జిల్లా వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్చి 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజిబివిల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తీర్ణత సాధించడానికి ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల మాదిరిగానే సిద్దిపేట జిల్లా ఈసారి కూడా రాష్ట్రంలో ఉన్నత స్థానంతోపాటు వందశాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని చదివించాలన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కోస రూ. 25 లక్షలు అందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఇంటి వద్ద సైతం చదివే విధంగా చూడాలని, ప్రతి క్షణం ప్రణాళికాబద్ధంగా చదువుకునేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, గురుకులాలు, కేజిబివిల్లో 10815 మంది విద్యార్థులు వదవ తరగతి చదువుతున్నారని, వారందరూ వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో 3309 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, ఎం. ఈ.ఓ.లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవాలయానికి సౌండ్ సిస్టం అందజేత

టేక్మాల్, జనవరి 28 (మనం న్యూస్): టేక్మాల్ మండలంలోని బొడ్మట్పల్లి గ్రామంలో గొల్లకుర్మల ఆరాధ్యదైవమైన బీరప్పస్వామి దేవాలయానికి రాయికోడ్కు చెందిన దుంద్రిరాజ్ గణపతి ట్రేటర్ యజమాని ఎం. రవిందర్ సౌండ్ సిస్టం గురువారం అందజేశారు. ఎంప్లిఫైర్, రెండు

మైకులు, మౌత్పీసు విరాలంగా అందించారు. దేవాలయాభివృద్ధికి తనవంతుగా సౌండ్ సిస్టం అందజేసిన రవిందర్కు గొల్లకుర్మ సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు దేవాలయాబివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఇందులో కుర్మ సంఘం అధ్యక్షులు భరత్. నాయకులు రవిందర్. కుర్మ సంఘ సభ్యులు బీరప్ప, క్రిష, చెన్నయ్య, మల్లేశం, రాజు, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

గజ్వేల్, జనవరి 28(మనం న్యూస్): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళిని మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి లయన్స్ క్లబ్ జ్ఞాపిక అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రగతి నివేదిక పుస్తకాన్ని లయన్స్ క్లబ్ సభ్యులకు ఎన్ సీ రాజమౌళి అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పనిచేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పదవి కాలం పూర్తయిన సందర్భంగా మంగళవారం వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి విశేష కృషిచేసిన రాజమౌళి అభినందనీయుడని వారి సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ లయన్ ఉప్పల మెట్టయ్య, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ పరమేశ్వర చారి, లయన్ నాగేందర్, లయన్ రామ్ ఫనిధర్ రావు, లయన్ ఎల్లం రాజు, లయన్ ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్పం ఉంటే సాధించనిది ఏదీ లేదు

- రాష్ట్రాన్ని తన వైపు తిప్పుకున్న కారేపల్లి కళాశాల
- ఇంటర్ విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుంది
- ఘనంగా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం



కారేపల్లి, జనవరి27 (మనం న్యూస్) : సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ఖమ్మం నయాబజార్ కళాశాల ప్రిన్సిపల్, రాష్ట్ర ప్రధానాచార్యుల సంఘం అధ్యక్షుడు కేఎస్ రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. కారేపల్లి కళాశాలలో మొదలైన కనీస అవసరాలైన ముత్రశాలల నిర్మాణం అనే ఉద్యమం యావత్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాటి 700 కళాశాలలకు మంజూరయ్యే విధంగా చేసి యావత్ రాష్ట్రాన్ని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల తనవైపుకు తిప్పుకుందన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం పాఠశాల, మధ్యాహ్నం కళాశాల నిర్వహిస్తున్న రోజులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చేందుకు గ్రామస్తులు దాతలు ముందడుగు వేయడంతో కళాశాల ఏర్పాటుకు తొలి అడుగు పడిందన్నారు. 1982వ సంవత్సరంలో అప్పటి స్థల దాత నేధునూరి వీర రాఘవరావు దాతృత్వం, గ్రామస్తుల సహకారంతో నేడు ఎందరో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు అందించిన కళాశాల ఏర్పడిందన్నారు. కారేపల్లి కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జన్మించడం, మరణించడం తప్పనిసరి అని ఈ మధ్య జీవిత కాలం ఏదో మంచి పని చేయాలని తపనతో ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. అటువంటి తపన కలిగిన అధ్యాపక, అధ్యాపకేతర బృందం మీ అందరికీ అందుబాటులో ఉందన్నారు. అద్భుతమైన బోధన వ్యవస్థతోపాటు, కళాశాలకు సహాయం చేయడానికి గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఇలా ఎందరో సిద్ధంగా ఉన్నారని వారందరినీ వినియోగించుకొని విద్యార్థులు దృఢమైన సంకల్పంతో ఉన్నతమైన విద్యార్థులుగా ఎదగాలన్నారు. మనం చదువుకునే కళాశాల చరిత్ర గుర్తుంచుకోవాలని, ఆ చరిత్రలో భాగస్వామ్యమై కళాశాల విశిష్టతను మరింత పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. నిరంతరం కళాశాల కోసం పరితపించే ప్రధానచార్యురాలు విజయ కుమారిని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారు. ఇంటర్ విద్యలో నేర్చుకునే నడవడిక, బోధన, క్రమశిక్షణ, సంకల్పం విద్యార్థులను లక్ష్యాల వైపుకు తీసుకొని వెళతాయన్నారు. కళాశాల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయాలను గమనంలోకి తీసుకుని వారందరి గౌరవాన్ని పెంపొందే విధంగా నడుచుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన సిబ్బంది ఖాదర్ అలీని శాలువాతో సన్మానించారు. కళాశాలకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, గ్రామ పెద్దలు నేదునూరి నరేష్, మోరిశెట్టి శంకర్ నారాయణ, సురేష్, మంజుల, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

త్రిష అంటేనే విజయం..!

- పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు
- అండర్ -19 మహిళా క్రికెట్ వరల్ కప్ పోటీల్లో
- రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన
- ప్రపంచ గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష

ఖమ్మం, జనవరి 28(మనం న్యూస్): త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

రెయిన్‌బో వెంచర్ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్

మిడ్జిల్, జనవరి 28 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి మండల కేంద్రంలో 2007వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన మిడ్జిల్ సర్వేనెంబర్ లో 207,217,218,219,220,221,222,223, 225,245 రెయిన్బో వెంచర్ లో కొంతమంది వ్యక్తులు ఈ మధ్యకాలంలో వ్యవసాయ భూమిగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించి వెంచర్ని, వెంచర్ లో వున్న రాళ్ళను తొలగించి వందల మంది ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులకు అన్యాయం చేయడం జరిగింది. మిడ్జిల్ గ్రామపంచాయతీకి రావాల్సిన పదిశాతం గ్రామపంచాయతీ భూమిని కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇట్టి విషయంపై పలుమార్లు అధికారులకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్యగా హెచ్చరిస్తూ ఇప్పటికైనా అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవసాయ భూమిగా చేసుకున్న వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, గ్రామపంచాయతీకి రావలసిన పది శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఆ భూమిని మిడ్జిల్ గ్రామ క్రీడా గ్రౌండ్ కు కేటాయించాలని, భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్ మండల నాయకులు నారాయణ , విష్ణు నాయక్ ,నరేష్, బిర్లాచంద్రశేఖర్, అనిల్ ,రాజేష్, గంగు నాయక్, విష్ణువర్ధన్ ,చంటి ,శ్రీశైలం, శివ శంకర్ , అరవింద్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 28 (మనం ప్రతినిధి): కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ నేరడ చిన్న గూడూరు, కేజీబీవీ నేరడ పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమమైన ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులని, ఉత్తేజపరిచినారువిద్యార్థులు కేవలం పాస్ వరకే కాకుండా ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించినారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవలసిన కోర్సుల గురించి కూడా వారికి క్యారియర్ గైడెన్స్ ని అందజేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం వసతి గృహాల్లో అమలు చేస్తున్న మెనో చాట్ ప్రకారం ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, మంచి పోషకాహారం అందించాలని, నేరడ గ్రామం కురవి మండలం, చిన్నగూడురు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలిక వసతి గృహం పరిసరాలను, విద్యార్థినీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిన్నగుడురు మండల కేంద్ర హైస్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, కచ్చితంగా మెనూ పాటించాలని, పదవతరగతి విద్యార్థుల రోజువారి గ్రాండ్ టెస్టుల ఉత్తీర్ణతను పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం ఇంకా పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పగిడిపల్లి లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి అవినీతి, మెడికల్ బోర్డు అవకతవకల లోపాలపై విచారణ జరిపించాలి

- ఏఏఎస్ జిల్లా ఇన్చార్జ్ ప్రేమ్ దయాళ్

కొత్తగూడెం, జనవరి 28(మనం న్యూస్) : సింగరేణి సంస్థలో నెలకొన్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్ మంగళవారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ బోర్డు పేరున నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేసి రానున్న రోజుల్లో సింగరేణి వారసులతో పాటు యువ తరానికి ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో వచ్చే 2025-2026 విద్య సంవత్సరానికి పూర్తి స్థాయిలో 'సీబీఎస్‌సి విద్యను ప్రారంభించి విద్య సంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల భర్తీ చేపట్టాలని, కాంట్రాక్టు ఉద్యోగులందిరికి పూర్తి స్థాయిలో ఉచిత విద్య, కార్పొరేట్ తరహా వైద్యం అందించాలని కోరారు. సింగరేణి ఉద్యోగుల తరహా సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి నెల 3వ తేదిన ప్రతి కాంట్రాక్టు ఉద్యోగుల అందరికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎండీ బలరాం మెడికల్ బోర్డు అక్రమాలపై త్వరలో సిఐడి నివేదిక వస్తుందని ఈ విషయం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తనని చెప్పారు. 2025-2026 విద్య సంవత్సరంలో సింగరేణి పాఠశాలలో సీబిఎస్ఈ సిలబల్ ప్రారంభిస్తామని తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా
మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

- భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, జనవరి 28(మనం బ్యూరో): మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వేల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు.ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులు పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 (మనంప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో మంగళవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్పి ఇన్స్పెక్టర్ నాగరాజు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

చిర్రమల్ల సమ్మక్క సారలమ్మను సందర్శించిన ఐటీడీఏ పీవో

జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం

ఐటీడీఏ పీవో బి రాహుల్..



కరకగూడెం, జనవరి 28 (మనం న్యూస్): ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే చిర్రమళ్ళ జాతర జరుగుతుందని ఐటీడీఏ పీవో బి రాహుల్ అన్నారు. మంగళవారం కరకగూడెం మండలం చిర్ర మల్ల గ్రామపంచాయతీ లోని సమ్మక్క సారలమ్మ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ సభ్యులు చందా లింగయ్య, వీరయ్య, బిక్షపతి, భూపతి అయ్యా, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్చం ఇచ్చి మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆదివాసీ నృత్యాలతో గుడి వద్దకు తీసుకొని వచ్చారు. ఆలయంలో ప్రదక్షణలు నిర్వహించి ఆలయ గర్భగుడిలో పూజల నిర్వహించారు. ఆలయ అర్చకులు ఐటీడీఏ పీవో రాహుల్ కి బొట్టు పెట్టి సన్మానించారు. అనంతరం ప్రజలు ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. పురాతనం నుంచి అనాదిగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తూ వస్తున్నామని ఆది దేవత సమ్మక్క తల్లి జాతరకు ఖర్చు ఎక్కువగా పెరుగుతుందని వారు తెలియజేశారు. అనాదిగా మేడారం పెద్ద జాతర తర్వాత సంవత్సరం పుట్టినిల్లు అయిన చిరుమల్ల సమ్మక్క సారక్క జాతర నిర్వహిస్తూ వస్తున్నామని వారు తెలిపారు. 2023లో 128 ఇలవేల్పులతో అంగరంగ వైభవంగా నిర్వహించామని వారు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. త్రాగునీరు, షెడ్లు, పురాతనంలో కట్టిన గద్దె మరమ్మత్తులు చేయించాలని వారి కోరారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ. గిరిజన అభివృద్ధి మంత్రి సీతక్క ఆదేశాలతో ఆలయ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. జాతరకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అని తెలిపారు. ఆలయ కమిటీ వారు తక్షణం కావాల్సిన వాటిని ఇలవేల్పుల కలయిక అయ్యే ఖర్చు వివరాలను తమకు అందించాలని తక్షణమే వాటిని మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని. పది రోజుల కాలం ఉండడంతో ఏది అవసరమో అది పూర్తి చేద్దామని శ్రేష్టంగా పరిష్కారాయే సమస్యను ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులను పంపించి తక్షణమే పూర్తి అయ్యే పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయిస్తానని అన్నారు. అధికారులకు ఏ ఏ అవసరమో వాటిని చూపించాలని ఆలయ కమిటీ వారిని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆశా వర్కర్లు ఎంపీడీవో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం అంగన్వాడి డప్పు కళాకారులతో ఫోటోలు దిగారు. అనంతరం చంద లింగయ్య దొర మాట్లాడుతూ. నివేదిక సిద్ధం చేసి వచ్చి తమరు కలుస్తామని జాతరకయ్యే ఖర్చు పనులను పర్యవేక్షించడానికి వచ్చినందుకు గిరిజనాభివృద్ధి సంస్థ పిఓ బి రాహుల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. ఆదివాసి సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు గ్రామాల ప్రజలు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

- మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి

దేవరకొండ, జనవరి 28(మనం న్యూస్): బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి తెలిపారు. దేవరకొండ పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ పైన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన -పద్మ అవార్డుల ఎంపిక విషయంలో తెలంగాణ ప్రజా గొంతుక గద్దర్ పైన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను . వెనుకకు తీసుకుని క్షమాపణ చెప్పాలి తెలంగాణ ఏర్పాటు సాధనకై గద్దర్ తన ఆట పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ , ప్రజా గొంతుకగా సామాజిక ఉద్యమాల కు తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని అన్నారు. ప్రజల ఆవేదన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా ఆయన మాట ఆట పాటలు ఉండేవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమైన బిజెపి మంత్రులు పద్మ అవార్డుల విషయంలోనూ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందన్నారు. గద్దర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను బహిరంగ క్షమాపణ చెప్పి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మధిర వ్యవసాయమార్కెట్ కమిటీ నియామకం

- ఉత్తర్వ్యలను విడుదల చేసిన వ్యవసాయ శాఖ

మధిర, జనవరి 28(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధిర మార్కెట్ కమిటీకి పాలకవర్గాన్ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు మంగళవారం విడుదల చేసింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎర్రుపాలెం మండలానికి చెందిన బండారు నరసింహారావును, వైస్ చైర్మన్ గా మధిర మండలం వంగవీటి గ్రామానికి చెందిన ఐలూరి సత్యనారాయణ రెడ్డిని నియమించింది. డైరెక్టర్లుగా అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, బాణావత్ వెంకటరమణ, షేక్ షన్ను, తూములూరి నాగేశ్వరరావు (రాజా), వంగాల రామారావు, వట్టి కొండ రామకృష్ణ, బొంతు నారాయణ గౌడ్, అనుములు వెంకటేష్, గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి అనురాధలను నియమించింది.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

- ఇంటి వద్ద మీ కోసం ఎదిరిచూసే మీ కుటుంబం ఉంటుంది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 28(మనం న్యూస్)ః ఇంటి వద్ద మీ కోసం ఎదిరి చూసే మీ కుటుంబ సభ్యులు ఉంటారనే ఆలోచన మీలో ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అల్మాస్ ఫంక్షన్ హాలు లో రాష్ట్ర రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్ , వెస్టెర్న్ ఆంధ్ర టోల్వేస్ ప్రైవేటు లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మన ప్రాణాలకు మనమే భద్రత కల్పించుకోవాలని, ప్రమాదాలు ఏ రూపంలో వస్తాయో తెలియదని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్య భీమా తీసుకోవాలని, ఆరోగ్య భీమా ఉంటే ఆరోగ్య సమస్యలకి ఇబ్బందులు రావన్నారు. సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్య వైద్యం పటిష్టంగా తయారు చేస్తున్నాం అన్నారు. మిమ్మల్ని నేను ఓటు బ్యాంకుగా భావించడం లేదని, శ్రమజీవులుగా , నా ఆత్మీయులుగా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. మీరు నిబంధనలకు లోబడి ఉంటే మీకు ఏ సమస్యలు రావని , నిబంధనలకు విరుద్ధంగా పోతే చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్ , క్యాబ్ డ్రైవర్ నాకు సంబంధించిన వారేనని, మీకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మీ పిల్లల విద్య, వైద్యానికి తోడ్పాటు అందిస్తామని, అందుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు . శ్రామిక వర్గం వారికి కూడా మహబూబ్ నగర్ విద్యా నిధి మాదిరిగా ఎలాంటి కార్యక్రమాలు చేయాలనే ఆలోచన చేస్తున్నానని , జిల్లా అధికారులతో కలిసి కార్యరూపం దాల్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. విద్య విషయంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాదేనని అందుకే మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఒక నియమం పెట్టుకోని తప్పక రూల్స్ పాటించాలని ఆయన సూచించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా ఎక్కువ ఆసుపత్రులలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రాలను, తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్, హైర్ వేహికిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రతా మాసోత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కిషన్ , వాసుదేవ్, వర్టికల్ డిఎస్పీ సుదర్శన్, ట్రాఫిక్ సిఐ భగవంత్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఆర్టీఏ సభ్యులు సలీం, జిల్లా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జంగం రాఘవేంధర్, నాయకులు అజ్మత్ అలి, లీడర్ రఘు, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో లక్ష్యాలను సాధించాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జనవరి 28 (మనం న్యూస్)ః జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీఓలు, ఏపీఓలతో డిఆర్డిఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ వారానికి ఆ వారం వంద శాతం పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలని, సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జనవరి 28 (మనం న్యూస్)ః నాగర్ కర్నూల్ మండలం లోని నాగనూల్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ దేవ సహాయం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. కోడిగుడ్లు బాగున్నాయో, చెడిపోయాయో అని తనిఖీ చేస్తూ నాణ్యతను నీటితో నిండి ఉన్న గిన్నెలో వేసి పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్, వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన పక్షంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ వెంట డిఇఓ రమేష్ కుమార్, గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి కేజీబీవీ పాఠశాలల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తదితరులు ఉన్నారు.

ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

భూత్పూర్, జనవరి 28 (మనం న్యూస్)ః భూత్పూర్ మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన రవికుమార్ రెడ్డికి వైద్యం కోసం సీఎం సహాయనిది చెక్కును దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాధితునికి సీఎం సహాయ నిధి ద్వారా రూ. 1 లక్ష 70 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

భుత్వ జిల్లా ఆసుపత్రి లో కుటుంబ ఆపరేషనులు చేయాలి

- దళిత సంఘాల ఆధ్వర్యంలో డిఆర్వోకు వినతిపత్రం ఇచ్చిన నేతలు
- ఆపరేషన్ చేసే డాక్టర్ లను నియమించాలి

మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి28 (మనం న్యూస్)ః మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు నెలల నుంచి పిల్లలు కాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చేయడం లేదు, వెంటనే చేయాలని జిల్లా డిఆర్ఓ కి దళిత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నుంచి వినతి పత్రం ఇచ్చారు. డిఆర్ఓ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి పరమేశ్వర్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, బహుజన మహనీయుల శోభయాత్ర, జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, కెవిపిఎస్ నాయకులు వెంకటేష్ ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణ, పాటించాలని, చెబుతోంది, జిల్లాలో పేదలు ఎక్కువ మొత్తంలో, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం, పేర్లు నమోదు చేసుకుని, నెలల తరబడి, ఎదురుచూస్తున్నారు. కానీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేయడం లేదు. పేరు నమోదు చేసుకున్న వాళ్లు, ఎప్పుడు చేస్తారనే సంబంధిత అధికారులు కలిసి అడిగితే, నీకు అంత తొందరగా ఉంటే ప్రైవేట్ హాస్పిటల్లో, చేయించుకోండి, ఇక్కడ చేయాలంటే మేము పిలిచినప్పుడు రండి అని, బాధిత మహిళలను బెదిరిస్తున్నారు. బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నరక యాతన అనుభవిస్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో 2023 నవంబర్ నెల నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం, పేరు నమోదు చేసుకున్న వాళ్లు వందలాది మంది ఉన్నారు. ఆపరేషన్ చేయకపోవడానికి, హాస్పిటల్స్ లో, జిఎన్ఎమ్, డ్యూటీ డాక్టర్లు, చెప్పున్న కారణాలు ఏమంటే, ఇక్కడ ఆపరేషన్ చేసే , డాక్టర్స్ లేరని, మందులు అందుబాటులో లేవని, రకరకాల కారణాలు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించాలని వారి కోరారు. ఆర్థిక స్తోమత లేని పేద మహిళలకు, ఉన్న ఆధారం ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి, అందులో కూడా న్యాయం జరగకపోతే, వారి ఆస్తులు అమ్ముకొని, వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు చూసుకోవాలని వారి కోరారు.

పశువైద్యశాలను తనిఖీ చేసిన పశువర్ధక శాఖ జేడీ

దేవరకద్ర, జనవరి 28(మనం న్యూస్)ః దేవరకద్ర పశువుల ఆసుపత్రిని మంగళవారం పశువర్ధక శాఖ జెడి మధుసూదన్ గౌడ్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని రికార్డులను కూడా ఆయన పరిశీలించారు. పశువుల ఆసుపత్రిలో కాస్త మందుల కొరత ఉన్నదని త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన చెప్పారు.రైతులకు అందుబాటులో ఉండి పశువులకు సంబంధించి అన్ని మందులను పంపిణీ చేయాలని ఆయన పశువైద్య అధికారి ప్రవీణ్ కు ఆదేశించారు.పశువుల ఆసుపత్రిలో మందుల కొరత ఉన్నది వాస్తవమేనని ఆయన చెప్పారు.దీనికి సంబంధించి నిధులు కూడా వస్తున్నాయని వచ్చిన వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

- అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, జనవరి 28(మనంన్యూస్)ః మహిళలు, విద్యార్థులు నేటి సమాజంలో ధైర్యంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ తెలిపారు. తాడూర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం మరియు పోక్సో చట్టం గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై ఇంటా బయట వారిపై నేరాలు పెరిగిపోతున్నాయని, మహిళ సాధికారతకు అవే ప్రధాన అవరోధాలు అవుతున్నాయన్నారు. స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తిస్తున్నాయి, సమాజం లో మహిళల శరీర అకృత్యాలు పై అస్లిల అసభ్య కర వాక్యాలు చేస్తూ వికృత ఆనందం పొందే వారు ఎక్కువై పోయారు, మహిళల గౌరవానికి ఉద్దేశపూర్వకంగా భంగం కలిగించే మాటలేవైన లైంగిక వేధింపుల కిందకే వస్తాయన్నారు. పని ప్రదేశాలలో, బస్ లో ఆటో లలో ఇలా ప్రయాణం లో ఉన్న మహిళలపై వేధింపులు జరుగుతున్నాయి, ఇలా ఎక్కడి కక్కడ పాఠశాలలో కళాశాలలో కీచకులు తిష్ట వేసి ఆడపిల్లని కాల్చుకు తింటున్నారు, మహిళల పై మానసికంగా శారీరకంగా దాడులకు పాల్పడితే మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలి మీ వివరాలు గోప్యంగా ఉంచబడుతాఈ, దాడి కి పాల్పడిన వారిపై కఠిన మైన చర్యలుంటాయని హెచ్చిరించారు. ఈ మధ్య సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు ఎక్కువగా తమ సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా అపరిచిత వెక్తుల ద్వారా మోస పోతున్నారన్నారు. ,ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని జిల్లా షీ టీం ఇంచార్జి విజయ లక్ష్మి వివరించారు. భరోసా కేంద్రం కో ఆర్డినేటర్ భరోసా సేవలు, పాక్ సో చట్టం గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో తాడూర్ ఖిఐ రాజశేఖర్ ,స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లయ్యా , షీ టీం మెంబెర్స్ వెంకటయ్య, వెంకట్ నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మల్లురవి ని కలిసిన చారకొండ కాంగ్రెస్ నేతలు

- అగ్రహారం తండా భూమి సమస్యలపై

చారకొండ, జనవరి 28(మనం న్యూస్)ః భూమి సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ని చారకొండ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం అందించారు.మంగళవారం పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి ని అగ్రహారం తండా భూ సమస్యలపై కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.పార్లమెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించారు.పాల్గొన్న వారిలో చారకొండ మండల అధ్యక్షులు జమ్మికింది బాలరాం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్,అగ్రహారం కాంగ్రెస్ నాయకులు పైరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వాహనాలకు కొత్త టైర్లు, బ్యాటరీలు

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి, జనవరి 28 (మనం న్యూస్)ః పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులలో భాగంగా ఉపయోగించే పోలీస్ వాహనాల యొక్క టైర్లు, బ్యాటరీలు క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి పోలీసు ఎం.టి. విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఏ, శ్రీనివాస్, (పి టి ఓ) పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ విభాగం నుండి వచ్చిన స్పేర్ పార్టు, టైర్లు, బ్యాటరీలు, పోలీసు వాహనాలకు (ఫోర్ వీలర్, టు వీలర్) వాహనాలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీసుశాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. వాహనాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వాహనంలోపల, బయట శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరిమితి, ఇతర నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. హైవేల మీద ప్రయాణం చేసే సమయంలో వేగనియమాలు విధిగా పాటించాలని, వాహనాల ఇంజన్ ఆయిల్, బ్రేక్, క్లచ్ అయిల్స్, కూలెంట్ అయిల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సమయానికి అనుగుణంగా ఆయిల్ మార్పు చేసుకుంటూ టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూడాలని కోరారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాల జీవితకాలాన్ని పెంచేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. రిజర్వ్ ఇన్స్పెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వాహనాల పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ క్రిష్ణ, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎం.టి. విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జనవరి 28 (మనం న్యూస్)ః జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం అచ్చంపేట కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ని సందర్శించి పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నారని, ఏ సమయం దాకా సేవలు కొనసాగిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఎక్స్ రే గదిని సందర్శించి రోజు ఎన్ని ఎక్సరేలు తీస్తున్నారు ఏ సమయం దాక తీస్తారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి, సంబంధిత సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టార్లలో నమోదయి ఉన్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. బ్లడ్ బ్యాంక్ని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసారు. బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. మేల్, ఫీమేల్ వార్డులను సందర్శించి వైద్యులు అందించే సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందిస్తున్న ఆహారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్స అందించే విధంగా డాక్టర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఎంతమంది హాస్పటల్ విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు .రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. స్కానింగ్ కోసం స్లాట్ లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఫార్మసీలో మందుల నిల్వ గురించి ఆరా తీశారు. ల్యాబ్ రెటర్ లో ఉన్న సౌకర్యాల గురించి, జనరల్ మెడిసిన్,అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని క్షుణ్ణంగా పరిశీలించి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మలేరియా డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రోజుల్లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు ఇంకా ఏమైనా అవసరాలుంటే తనకు తెలియజేసిన యెడల వాటన్నిటిని త్వరితగతిన సమకూరుస్తామని తెలిపారు .వైద్య సేవలను మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభు, డ్యూటీ డాక్టర్లు తదితరులు ఉన్నారు.

పరువు నష్టం కేసు.. సీఎం ఆతిశీకి ఊరట

- ఢిల్లీ సీఎం ఆతిశీపై దాఖలైన పరువు నష్టం పిటిషన్ కొట్టివేత

ఢిల్లీ,జనవరి 28: అసెంబ్లీ ఎన్నికల వేళ ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి ఊరట లభించింది. ఆమెకు వ్యతిరేకంగా భాజపా దాఖలు చేసిన పరువునష్టం పిటిషన్‌ను నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. ఆమె మొత్తం పార్టీని ఉద్దేశించి మాట్లాడారని.. ఒక్క వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యానించలేదని న్యాయస్థానం పేర్కొంది. దీంతో ఆమెకు ఈ కేసులో ఉపశమనం లభించింది. గతేడాది లోకసభ ఎన్నికల ముందు మంత్రిగా వ్యవహరించిన ఆతిశీ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు.

తమ పార్టీలో చేరకపోతే.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆప్ నేతలను అరెస్టు చేస్తుందని కాషాయ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు బెదిరించారని ఆమె ఆరోపించారు. దీంతో ఆతిశీకి వ్యతిరేకంగా బీజేపీనేత ప్రవీణ్ శంకర్ కపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీంతో పాటు ఆమెపై న్యాయస్థానంలో పరువునష్టం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుపై కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆతిశీ బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారని.. ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడలేదని పిటిషన్‌ను కొట్టివేసింది. ఇదిలా ఉండగా.. దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.

ఢిల్లీ , హరియాణా ప్రభుత్వాల మధ్య యమునా వార్

హరియాణా నుంచి వస్తున్న యమునా నది నీటిలో అమోనియా స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీ సీఎం అతిశీ పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం యమునా నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై అతిశీ స్పందించారు. ఈవిషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ఓ లెటర్ విడుదల చేశారు. 'హరియాణా నుంచి ఢిల్లీ లోకి ప్రవేశిస్తున్న యమునా నదిలోని నీటిలో అమోనియా స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉంటున్నాయి. ఇవి మానవ శరీరానికి చాలా ప్రమాదం. ఈ నీటిని శుద్ధి చేసి ఢిల్లీ ప్రజలకు పంపిణీ చేయడం సాధ్యం కాదు. ఢిల్లీ జల్ బోర్డుకు చెందిన నీటి శుద్ధి కర్మాగారాలు అమోనియా స్థాయిలు 1పీపీఎం వరకు శుద్ధి చేయగలవు. కానీ, హరియాణా నుంచి వస్తున్న నీటిలో ఆ పరిమితులు అధికంగా ఉన్నాయి. దీని కారణంగా దేశ రాజధానిలో దాదాపు 34 లక్షల మంది ప్రజలకు నీటి సరఫరా 15-20 శాతం తగ్గిపోయింది. ఈ నీటి వల్ల మూత్రపిండాలు దెబ్బతినడంతో పాటు శ్వాశకోస ఇబ్బందులు వస్తాయి. ఈ విషయాలన్నీ హరియాణా ప్రభుత్వానికి తెలుసు. అయినా ఉద్దేశపూర్వకంగా నీటిలో పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారు. ఇది నిర్లక్ష్యపు చర్య కాదు. జల ఉగ్రవాదం. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికలపై ప్రభావం చూపాలనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారు' అని అతిశీ పేర్కొన్నారు. ఇక, ఈ విషపూరితమైన నీరు ఢిల్లీ కి రాకుండా అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని ఆమె అభ్యర్థించారు. మరోవైపు ఆప్ చేస్తున్న ఆరోపణలను హరియాణా సీఎం నయాబ్‌సింగ్ సైనీ ఖండించారు. ఆరోపణలు చేసి తప్పించుకోవడం కేజ్రీవాల్ స్వభావమంటూ విమర్శలు చేశారు. నీటి పంపిణీ చేయడం తెలియక ఇతరులపై నిందలు వేస్తున్నారన్నారు. ఆప్ తన చీఫ్ సెక్రటరీని పంపిస్తే.. సోనిపట్ వద్ద ఢిల్లీ లోకి ప్రవేశిస్తున్న నీటి నాణ్యతను తనిఖీ చేయమని అధికారులను ఆదేశిస్తామన్నారు.

ధనికులకు రుణమాఫీ.. ఇదో భారీ కుంభకోణం

- అరవింద్ కేజ్రీవాల్ మోదీకి లేఖ

ఢిల్లీ,జనవరి 28 : బిలియనీర్లు తీసుకున్న రుణాలను కేంద్రప్రభుత్వం మాఫీ చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీజాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. వారి రుణమాఫీని నిషేధించేలా దేశవ్యాప్తంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ.. ప్రధాని మోదీకి ఆయన లేఖ రాశారు. ఆ రుణాల మాఫీ వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి అందులో పేర్కొన్నారు.

''కోటీశ్వరులు తీసుకున్న రూ.వేల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేస్తోంది. వారికి అనుకూలంగా వ్యవహరిస్తోంది. దీంతో సాధారణ ప్రజలు అధిక పన్ను భారాన్ని మోయలే కపోతున్నారు. బిలియనీర్లకు మాత్రం ప్రయోజనం చేకూరుతోంది. పౌరులు తమ జీతాల నుంచి సగాన్ని పన్నుల రూపంలో చెల్లిస్తుంటే.. మోదీ సర్కారు మాత్రం ధనవంతులకు రుణాలు మాఫీ చేస్తోంది'' అని కేజ్రీవాల్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ''సామాన్యులు తీసుకునే గృహ, వాహన ఇతర రుణాలను కేంద్రం ఎందుకు మాఫీ చేయడం లేదు..? ఒకవేళ బిలియనీర్ల రుణమాఫీని ఆపితే.. సామాన్యులపై ఆదాయపు పన్ను, జీఎస్టీ రేట్ల భారాన్ని సగానికి తగ్గించొచ్చు. అంతేకాకుండా, ఆదాయపు పన్ను పరిమితిని రెట్టింపు చేయొచ్చు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తొలగించొచ్చు. ధనవంతులకు రుణమాఫీ అనేది భారీ కుంభకోణం. దీనికి ముగింపు పలికే సమయం ఆసన్నమైంది'' అని అన్నారు. కాగా.. త్వరలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ఆప్ తీవ్రంగా శ్రమిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్, బీజేపీలు అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజలపై హామీలు కురిపిస్తున్నాయి. ఈనేపథ్యంలోనే ధనికుల రుణమాఫీ అంశంపై కేజ్రీవాల్ గళమెత్తారు.

మహారాజులు ఏం చేశారో రాహుల్ తెలుసుకొని మాట్లాడాలి: సింధియా

ఢిల్లీ, జనవరి 28: పూర్వం రాజ కుటుంబాలు చేసిన సహకారాలను విస్మరించడం రాహుల్ గాంధీ అజ్ఞానానికి నిదర్శనమని రాజ కుటుంబ వారసులు, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎంపీ దుష్యంత్ సింగ్ విమర్శించారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రాజ కుటుంబ వారసుడు, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం రాజులకు తప్ప వెనకబడిన వర్గాలకు ఎలాంటి అధికారాలు లేవని రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. మహారాజులు ప్రజల కోసం ఏం చేశారో ముందు తెలుసుకొని తరువాత ఇలాంటి వ్యాఖ్యలు చేయాలన్నారు. బరోడా రాజు సాయాజీ రావ్ గైక్వాడ్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విద్యకు సాయం చేశారని గుర్తు చేశారు.

1902లో షాహూజీ మహారాజ్ వెనకబడిన తరగతులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి.. సామాజిక న్యాయానికి పునాది వేశారని అన్నారు. గ్వాలియర్ మాధవ్ మహారాజ్ వెనకబడిన తరగతుల సాధికారత కోసం విద్య, ఉద్యోగ కేంద్రాలను స్థాపించారని అన్నారు. ,దోల్పూర్ రాజ

కుటుంబీకులు సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషించారని.. మహారాజ్ రాణా నిహాల్ సింగ్ పరిపాలనను ఆధునికీకరించారన్నారు. అప్పట్లోనే ఆయన రహదారులు, ఆసుపత్రులు, రైల్వేలు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. రాజులు ప్రజలకు చేసిన సహాయాలను విస్మరించడం రాహుల్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ఆయనకు అలవాటేనని.. ఇప్పటికైనా వాటినుంచి బయటకు వచ్చి ప్రజల సమస్యలపై ఆలోచించాలని సూచించారు. దళితులు, వెనకబడిన తరగతుల వారి హక్కులను కాలరాసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని దుయ్యబట్టారు. రోజూ రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని తిరిగే రాహుల్ అధికార కాంక్షతోనే అలా మాట్లాడుతున్నారని ఎంపీ దుష్యంత్ సింగ్ మండిపడ్డారు.

మధ్యప్రదేశ్‌లోని మహులో నిర్వహించిన సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. పూర్వం రాజుల పాలనలో దళితులు, వెనకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను బానిసలుగా చూసేవారని.. వారికి ఎటువంటి హక్కులు ఉండేవి కావని అన్నారు.

'రూబీ ధల్లా'.. ట్రంప్ బాటలో కెనడా నేత

ఒట్టావో, జనవరి 28: కెనడా ప్రధానమంత్రి పదవికి లిబరల్ పార్టీ తరఫున పోటీ పడుతున్న వారిలో భారత సంతతి వ్యక్తుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కెనడా ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు జస్టిన్ ట్రూడో ప్రకటించిన నేపథ్యంలో తదుపరి ప్రధాని ఎన్నిక ఆసక్తిగా మారింది. ఇందుకోసం లిబరల్ పార్టీ తరఫున పోటీ పడుతున్న వారిలో భారత సంతతి వ్యక్తుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ జాబితా నుంచి అనితా ఇందిరా ఆనంద్ వైదొలగనున్నట్లు ఇటీవల ప్రకటించగా.. తాజాగా రూబీ ధల్లా పార్టీ నాయకురాలి రేసులో చేరిపోయారు. తాను ప్రధానిగా ఎన్నికైతే అక్రమ వలసదారులను బహిష్కరిస్తానని హామీ ఇస్తూ ఆన్‌లైన్‌లో ప్రచారం మొదలుపెట్టారు. 1970ల్లో కెనడాకు వలసవెళ్లిన ఓ పంజాబీ కుటుంబంలో రూబీ ధల్లా జన్మించారు.

భిన్న కుటుంబ నేపథ్యమున్న రూబీ.. అందాల పోటీలు, నటన, వ్యాపార తదితర రంగాల్లో తనదైన ముద్ర వేశారు. కెనడాతోపాటు లిబరల్ పార్టీ అంటే ఎంతో మక్కువ చూపించే ఆమె.. స్వయంకృషితో ఎదిగిన వ్యాపారవేత్తగా అభివర్ణించుకుంటారు. పొలిటికల్ సైన్స్‌తోపాటు బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం డాక్టర్ ఆఫ్ చిరోప్రాక్టిక్ పట్టా పొందారు. రాజకీయాల్లోకి రాకముందు చిరోప్రాక్టర్‌గా, నటిగానూ చేశారు. 1993 మిస్ ఇండియా-కెనడా అందాల పోటీల్లో రన్నరప్‌గా



నిలిచారు. వ్యాపారవేత్తగా ఎదిగిన ఆమె.. ధల్లా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు సీఈవో, అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

రూబీ ధల్లాకు పదేళ్ల వయసున్నప్పుడే నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీకి లేఖ రాసి అందరి దృష్టిని ఆకర్షించారు. అప్పట్లో పంజాబ్‌లో హింసాత్మక ఘటనలు, ఆపరేషన్ బ్లూస్టార్స్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించాలని అందులో కోరారు. ఆ లేఖ గురించి ఇందిరా గాంధీ ఓ విలేకరుల సమావేశంలో ప్రస్తావించడంతోపాటు వ్యక్తిగతంగా బదులిచ్చినట్లు సమాచారం.

అంతేకాకుండా ధల్లాను భారత్‌కు ఆహ్వానించినప్పటికీ.. ఆమె భారత్ రాకముందే ఇందిరా హత్యకు గురయ్యారు. తనకు 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడే లిబరల్ పార్టీతో రూబీ ధల్లా పనిచేయడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. బ్రాంప్టన్-స్ప్రింగ్‌డేల్ నియోజకవర్గం నుంచి 2004లో తొలిసారి పార్లమెంటుకు ఎన్నికైన ఆమె 2011 వరకు కొనసాగారు. కెనడా పార్లమెంటుకు వరుసగా మూడుసార్లు ఎన్నికైన భారత సంతతి మహిళా నేతగా రికార్డు సృష్టించారు. తాజాగా ప్రధానమంత్రి రేసులో ఉన్నానని ప్రకటించుకున్న ఆమె.. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతానని హామీ ఇస్తున్నారు. 'ప్రధానిగా అక్రమ వలసదారులను బహిష్కరించడంతోపాటు మానవ అక్రమ రవాణాను కట్టడి చేస్తా. ఇది నా హామీ''అంటూ రూబీ ధల్లా ఓ వీడియో విడుదల చేశారు. అయితే,అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాదిరగానే ధల్లా హామీలు ఉండటంతో సామాజిక మాధ్యమాల్లో ఈమెపై భిన్న స్పందనలు వస్తున్నాయి.

చైనీస్ డీప్‌సీక్ యాప్ సంచలనం

- అమెరికా కంపెనీలకు ట్రంప్ వార్నింగ్

న్యూయార్క్, జనవరి 28: చైనీస్ డీప్‌సీక్ యాప్ గురించి డోనాల్ ట్రంప్ పాజిటివ్‌గా మాట్లాడారు. సంచలనం సృష్టిస్తున్న ఆ యాప్ టెక్నాలజీని అమెరికా కంపెనీలు సవాల్‌గా తీసుకోవాలన్నారు. మన ఏఐ పరిశ్రమకు మేల్కొలుపు లాంటిదన్నారు. డీప్‌సీక్ వల్ల ఎన్‌విడియా చిప్ కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. చైనాకు చెందిన ఆ కొత్త తరహా ఏఐ యాప్.. వారం క్రితమే మార్కెట్లోకి రిలీజైంది. కానీ ఆ యాప్ అమెరికా మార్కెట్‌తోపాటు ప్రపంచదేశాల్లో మార్కెట్లను షేక్ చేస్తున్నది. డీప్‌సీక్ టెక్నాలజీ.. అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొల్పులాంటిదని దేశాధ్యక్షుడు డోనాల్ ట్రంప్ తెలిపారు. లేజర్ ఫోకస్‌తో కాంపిటీషన్‌పై దృష్టి పెట్టి విజయం సాధించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన డీప్‌సీక్ యాప్ తన ప్రత్యర్థులను వెనక్కి నెట్టేసింది. చాట్జీపీటీని కూడా డీప్‌సీక్ యాప్ వెనక్కి నెట్టేసింది. అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఫ్రీగా డౌన్లోడ్ చేసిన యాప్‌గా డీప్‌సీక్ నిలిచింది. డీప్‌సీక్ టెక్నాలజీతో.. అమెరికా ఏఐ ఇండస్ట్రీ ఆందోళనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. తక్కువ ఖర్చుతో తయారైన డీప్‌సీక్ ఏఐ యాప్తో.. అమెరికా స్టాక్ మార్కెట్లో ప్రకంపనలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ వణికిపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మేటిగా భావించిన ఎన్‌విడియా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఒక్కసారిగా ఆ కంపెనీ 500 బిలియన్ల డాలర్లు కోల్పోయింది. అనేక టెక్నాలజీ కంపెనీల షేర్లు కూడా ట్రేడింగ్‌లో పతనం అయ్యాయి. అయితే ఆ రోజునే తమపై సైబర్ దాడి జరిగినట్లు డీప్‌సీక్ కంపెనీ వెల్లడించింది. తన లేటెస్ట్ మోడల్‌పై డీపీసీక్ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. జానుస్-ప్రో-7బీ మోడల్ .. ఇమేజ్ జనరేషన్లో అత్యద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నది. ప్రత్యర్థులు ఓపెన్ ఏఐ, స్టెబిలిటీ ఏఐ కన్నా మెరుగ్గా జానుస్ మోడల్ ఉందని డీప్‌సీక్ తెలిపింది.డీప్‌సీక్‌కు చెందిన చాట్‌బాట్ యాప్‌ను జనవరిలో డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.మరోవైపు వాట్ ఈజీ డీప్‌సీక్ అని ఇంటర్నెట్లో జోరుగా సెర్చ్ జరుగుతోంది. కోట్లాది సంఖ్యలో నెట్ యూజర్లు ఆ యాప్ గురించి అన్వేషిస్తున్నారు. డీపీసీక్ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్ తర్వాత మళ్లీ.. డీపీసీక్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారు. ప్రస్తుతం చైనాలో కొత్త సంవత్సర వేడుకలు సాగుతున్నాయి. చైనీస్ సోషల్ మీడియాలో ఏఐ, డీపీసీక్ .. ట్రెండింగ్ టాపిక్‌గా నడుస్తోంది. కొత్త ఇయర్‌కు డీపీసీక్ పెద్ద గిఫ్ట్ అని చైనీయులు భావిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో పాపులర్ అయిన టిక్‌టాక్‌ను మైక్రోసాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ తెలిపారు.

మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పు: ఫ్రాన్స్ ప్రధాని

పారిస్, జనవరి 28:ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్ బేరో విరుచుకుపడ్డారు. ప్రపంచ నేతలతో ఎలాన్ మస్క్‌కు విభేదాలు పెరుగుతున్నాయి. తాజాగా ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్ బేరో మస్క్‌పై తీవ్ర విమర్శలు చేశారు. మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆయన పేర్కొన్నారు. 'ఎలాన్ మస్క్ ప్రజాస్వామ్యానికి ముప్పు సృష్టిస్తున్నాడు. మనస్సాక్షిని పాలించే హక్కు డబ్బుకు ఇవ్వకూడదు' అని బేరో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మస్క్ ఇటీవల ఫ్రాన్స్, యూరప్‌లను ఉద్దేశిస్తూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు ఆయా దేశాలు దాసోహం కావాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. కుదరనిపక్షంలో ఆధిపత్యం,

అణచివేత, అట్టడుగు స్థాయిని ఎదుర్కోవాల్సి వస్తోందంటూ హెచ్చరించారు. ఈనేపథ్యంలో ఫ్రాన్స్ ప్రధాని తాజాగా స్పందించారు.

కొన్ని నెలల నుంచి మస్కుకు ప్రపంచ నేతలకు మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, కెనడా ప్రధాని ట్రూడో, అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వంటి వారితో మాటల యుద్ధాలకు దిగారు. ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు.

మరోవైపు తమ దేశ ఎన్నికల్లో టెస్లా అధినేత నేరుగా జోక్యం చేసుకొంటున్నాడని ఫ్రాన్స్ అధినేత మేక్రాన్, కెనడా ప్రధాని ట్రూడో, యూకే పీఎం స్టార్మర్, నార్వే ప్రధాని జోనాస్ ఆరోపించారు. యూకేలోని గ్రూమింగ్ గ్యాంగ్స్ అరాచకాలపై సైతం వరుస ప్రకటనలు చేశారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో ఉన్నవేళ స్టార్మర్ వాటిని అదుపు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ ఆరోపణలను యూకే పీఎం స్టార్మర్ తిరస్కరించారు. మస్క్ పేరు ప్రస్తావించకుండా.. అబద్ధాలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్నారు. అత్యాచారాలకు గురైన చిన్నారులకు న్యాయం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

అమెరికన్లకు ఆదాయపు పన్ను రద్దు.. ట్రంప్?

వాషింగ్టన్, జనవరి 28: అమెరికా వాసులకు ఆదాయపు పన్ను రద్దు చేస్తామని, భారత్, చైనాలపై దిగుమతి సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు.

అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పనరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. 'అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను'' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు.

అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేందన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

చైనా, భారత్‌పై టారిఫ్‌లు తప్పవు..

భారత్, చైనా, బ్రెజిల్‌పై అత్యధిక పన్నులు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. ''బయట దేశాలు ఏం చేస్తున్నాయో చూడండి. చైనా భారీగా పన్నులు వసూలు చేస్తుంది. ఇక భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నాయి. మనం అలా జరగనీయకూడదు. అమెరికా ప్రయోజనాలు అన్నింటికంటే ముందుండాలి'' అని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ గత డిసెంబర్‌లోనే బ్రిక్స్ దేశాలు ప్రత్యేక కరెన్సీ తీసుకొస్తే 100శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. డాలర్ వినియోగం నిలిపేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మోదీ నోట 'కోల్ ప్లే' మాట..

- కాన్సర్ట్ ఎకానమీకి ప్రధాని బూస్ట్

లభువనేశ్వర్, జనవరి 28: విశ్వవ్యాప్తంగా యువతను ఉర్రూతలూగిస్తున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ 'కోల్ ప్లే'.. ఇప్పుడు భారత్‌లోనూన సందడి చేస్తోంది. ఇటీవల రెండు నగరాల్లో జరిగిన ఈ ఈవెంట్లకు యువత ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా దీని గురించి మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని.. తన ప్రసంగంలో 'కోల్ ప్లే' ప్రదర్శనలను ప్రస్తావించారు. కాన్సర్ట్ ఎకానమీకి బూస్ట్ ఇచ్చే దిశగా ఆలోచన చేయాలన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఉత్కర్ష ఒడిశా సదస్సుకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''ముంబయి, అహ్మదాబాద్‌లో నిర్వహించిన కోల్డ్‌ప్లే కాన్సర్ట్ అద్భుత చిత్రాలను మీరు వీక్షించే ఉంటారు. ఇలాంటి లైవ్ కాన్సర్ట్‌కు మన దేశంలో మంచి స్కోప్ ఉందని చెప్పేందుకు ఆ షోలు నిదర్శనం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద కళాకారులు.. ఇప్పుడు భారత్ వైపు ఆకర్షితులవుతున్నారు'' అని మోదీ వ్యాఖ్యానించారు. ''గత 10ఏళ్లుగా లైవ్ ఈవెంట్లు, కాన్సర్ట్‌ల ట్రెండ్ పెరుగుతోంది. దేశంలో కాన్సర్ట్ ఎకానమీ రంగం రోజురోజుకీ వృద్ధి చెందుతోంది. సంగీతం, నృత్యం, కథలకు సంబంధించి మనది ఘనమైన వారసత్వం. ఇలాంటి దేశంలో కాన్సర్ట్‌కు విశేష ఆదరణ లభిస్తుంది. ఇందుకు తగ్గ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగాలు దృష్టి సారించాలి. కాన్సర్ట్ ఎకానమీకి మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలి'' అని ప్రధాని సూచించారు. 'మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్ వరల్డ్ టూర్'లో భాగంగా కోల్ ప్లే బ్యాండ్ భారత్లో ఐదు కాన్సర్ట్‌లను నిర్వహించింది. వీటికి విపరీతమైన క్రేజ్ లభించింది. ముంబయి, అహ్మదాబాద్‌లో ఇచ్చిన ఈ ప్రదర్శనలకు బాలీవుడ్, క్రీడా ప్రముఖులు హాజరై సందడి చేశారు.

వివేక్ తప్పుకోవడం వెనక మస్క్

వాషింగ్టన్,జనవరి 28: డోజ్ నుంచి వివేక్ రామస్వామి వైదొలగడం వెనక టెస్లా బాస్ ఎలాన్ మస్క్ హస్తం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై రామస్వామి తాజాగా స్పందించారు. అమెరికాలో ట్రంప్ సర్కార్ కొత్తగా ఏర్పాటు చేసిన 'డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ'(డోజ్) నుంచి భారత సంతతి రాజకీయ నాయకుడు వివేక్ రామస్వామి వైదొలిగిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే ఆయన ఈ మేరకు నిర్ణయం ప్రకటించడంపై సర్వత్రా చర్చకు దారితీసింది. దీని వెనక టెస్లా బాస్ ఎలాన్ మస్క్ హస్తం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఆ ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. అంతేకాకుండా మస్క్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

మస్క్‌తో విభేదాలపై ఫ్యాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. డోజ్ శాఖకు సంబంధించి తాము అనుసరించిన మార్గాలు భిన్నవైనవే అయినా పరస్పరం అనుకూలమైనవే అని తెలిపారు. తాను రాజ్యాంగం, చట్టాల ఆధారిత వైఖరిని నమ్ముతానని తెలిపారు. ఇక మస్క్ టెక్నాలజీపై మంచి పట్టు ఉందని.. సాంకేతిక, డిజిటల్ విధానంలో దిశానిర్దేశం చేసే వ్యక్తి మస్కును మించిన వారు మరొకరు ఉండరేమో అని అన్నారు. అంతే తప్ప ఇద్దరి మధ్యా ఎలాంటి విభేదాలు లేవని రామస్వామి క్లారిటీ ఇచ్చారు. ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం వివేక్ రామస్వామి పోట

ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సాగర్ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్, జనవరి 28(మనం న్యూస్): నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి వైద్య సేవల గురించి కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ హరికృష్ణ లో అడిగి తెలుసుకున్న పిదప అన్ని వార్డులు కలియతిరిగి ఆసుపత్రి గొప్పతనాన్ని తెలియజేశారు. సాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు పోటీపడే విధంగా వైద్య సౌకర్యాలు, ఆధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అత్యవసర సేవలు, క్యాజువాలిటీ, సాధారణ ప్రసవాలకు సాగర్ ఏరియా ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపి, క్యాజువాలిటీ , ఎమర్జెన్సీ, ఎం సి హెచ్ , లేబర్ తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం. హరి కృష్ణ ,ఆస్పత్రి డాక్టర్లతో మాత, శిశు సంరక్షణ, ప్రసవాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రసవాలతో పాటు , మాత, శిశు సంరక్షణకు డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ఎమర్జెన్సీ ,క్యాజువాలిటీ సేవలతో పాటు, సాధారణ ప్రసవాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు. సాగర్ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ముఖ్యంగా అధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని, ఈ ఆసుపత్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని దివంగత ప్రధాని నెహ్రూ హయాంలో శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అలాగే ఇక్కడి డాక్టర్లు సైతం ప్రతిభావంతులు ఉన్నారని, మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు. ఆస్పత్రికి కావాల్సిన ఏ ఎన్ ఎం లు,ఆశ వర్కర్లు ,102 అంబులెన్స్ వాహనం డ్రైవర్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాత ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆస్పత్రి ఆర్ఎంవో, భాను ప్రసాద్ నాయక్ గైనకాలజిస్ట్, జగేందర్ కుమార్, వసంత ఇతర డాక్టర్లు ఉన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు

- బైక్ రేసింగ్ పై నియంత్రణ
- డీఎస్పీ రాజశేఖర రాజు

మిర్యాలగూడ జనవరి 28 (మనం న్యూస్): నేరాల నియంత్రణకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సహకరించాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు కోరారు. మంగళవారం మిర్యాలగూడ రూరల్ పీఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు. పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా నుంచి హనుమాన్ పేట ప్లై ఓవర్ వరకు బెట్టింగులు పెట్టి బైక్ రేసింగ్ కు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచా రం మేరకు పూర్తిస్థాయి నిఘా వేసినట్టు చెప్పారు. వార్డుల్లో సౌండ్ వచ్చేలా మైకులు వాడినా... త్రిబుల్ రైడింగ్, శబ్ద కాలుష్యం చేసిన బైకులను సీజ్ చేసి, కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల పట్ల సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ లు పిల్లి లోకేష్, చల్లా వెంకటేశ్వర్లు ఉన్నారు.

సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- పాత పెన్షన్ విధానమునే కొనసాగించాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి

దేవరకొండ, జనవరి 28(మనం న్యూస్): ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీ ప్రకారము సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానము నే కొనసాగించాలి అని వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లేపల్లి, దేవరకొండ కేంద్రంలో వివిధ ఉపాధ్యాయ ,అధ్యాపకులను కలిసి ఓట్లను అభ్యర్థించినారు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసిన ఇప్పటికీ పరిష్కారం ఖాళీదన్నారు టీచర్లు తమ అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్, జిఐఎస్ లోన్లు , సరెండర్ లీవులు బిల్లులు గత ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నవి, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగ విరమణ వయసు పెంచే ఆలోచనను విరివించు కోవాలి . ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినట్లుగానే తెలంగాణలో కూడా స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని. నన్ను శాసనమండలికి గెలిపిస్తే అన్ని యజ మాన్యాలు ఎయిడెడ్ మోడల్ స్కూల్స్ గురుకుల కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపులు జరుపుటకు , యూనివర్సిటీ ,మెడికల్, అగ్రికల్చర్ ,వెటర్నరీ, ఇంజనీరింగ్, నవోదయ కేంద్ర పాఠశాలలో అధ్యాపకుల సమస్యలు ఎప్పటికప్పుడు పరి ష్కారము నకు కృషి చేస్తానని అన్నారు. టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పన్నాల గోపాల్ రెడ్డికి టిజిఎస్ పార్టీ నల్గొండ జిల్లా పూర్తి మద్దతు తెలియజేస్తుంది, విద్యార్థి దశ నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ విద్యారంగా సమస్యల పట్ల స్పందిస్తూ పనిచేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకు అయిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పన్నాల గోపాల్ రెడ్డిని అధ్యాపక, ఉపాధ్యాయులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరినారు ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు , కర్ణకంటి కిరణ్ కుమార్, కట్ల జగన్నాథం, పి జానయ్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

చిట్యాల, జనవరి 28(మనం న్యూస్): ఫిబ్రవరి 03 నుంచి జరిగే నార్కెట్పల్లి మండల చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, దేవాదాయశాఖ తరుపున ఆహ్వానపత్రికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయ అధికారులు, అర్చకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులు డా రామ్మూర్తికి పితృయోగం

- ఘనంగా నివాళులర్పించిన సంతాపం తెలిపిన ప్రముఖులు
- అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, జనవరి 28 (మనం ప్రతినిధి): ప్రముఖ వైద్యులు ఉర్లుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ తండ్రి అంజయ్య పట్టణంలోని విద్యానగర్ ఆయన నివాసంలో మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్ల మల్లయ్య యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, పలువురు వర్తక వాణిజ్య వ్యాపార వైద్య రంగ రాజకీయ ప్రముఖులుమిత్రులుశ్రేయోభిలాషులు అంజయ్య మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రామ్మూర్తి యాదవ్ కుటుంబానికి సంతాపం తెలిపారు. పార్థివ దేహాన్ని నివాళులర్పించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, వై. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, నాయకులు గండూరి ప్రకాష్, వెలుగు వెంకన్న, సాజిద్ ఖాన్, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, లక్ష్మణరావు, సందీప్, బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు నివాళులర్పించారు.

అంతిమయాత్రలో పాల్గొన్న పర్యాటక చైర్మన్ రమేష్ రెడ్డి

ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి యాదవ్ తండ్రి అంజయ్య మృతి చెందడంతో మంగళవారం మృతుని నివాసం నుండి మహా ప్రస్థానం వరకు కొనసాగిన అంతిమయాత్ర ర్యాలీలో రాష్ట్ర అభివృద్ధి పర్యటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

యూరియాను బ్లాక్ లో అమ్మితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం

- యూరియాకు కృత్రిమ కొరత సృష్టించవద్దు
- జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు
- అవసరమైనంత మేర యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, జనవరి 28 (మనం ప్రతినిధి): నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ షాపుల దుకాణాల యజమానులు యూరియాకు కృత్రిమ కోరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కనగల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియాను బ్లాక్ లో విక్రయించినట్లయితే ఆ షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రైతులు సాగు చేస్తున్న భూముల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత యూరియా అవసరమో అంతమేరకు సరఫరా చేయాలని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. ఫర్టిలైజర్ దుకాణాదారులు వారి వద్ద ఉన్న యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఎక్కడైనా యూరియాకు సమస్యలు ఉన్నట్లు తెలిస్తే జిల్లా వ్యవసాయ అధికారి లేదా ఆయా మండలాల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదని, అవసరమైనమేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కనగల్ ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలను, సరఫరా వివరాలను కంప్యూటర్ ద్వారా ఆన్లై న్లో పరిశీలించారు.

బండి సంజయ్ వాక్యాలపై బగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

- ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి
- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

తుంగతుర్తి, జనవరి 28(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీ, గద్దర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలకు యూత్ కాంగ్రెస్ నాయకులు బగ్గుమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబర్దార్ అని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపుతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, పోటోతో ఇందిరమ్మ సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతు న్నారని చెప్పారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని ఖబర్దార్ అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పెమువందని ప్రశ్నించారు. బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరికొప్పుల నరేష్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కొండరాజు, టిపిసిసి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు రామడుగు నవీన్ చారి, భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకు లు పెద్ద బోయిన అజయ్ కుమార్, గుండ గాని మహేందర్, మాచర్ల అనిల్, ఎస్కే వలి, కొండగ డుపులో నవీన్,ఎస్.కె అక్బర్ బాషా, దుశెట్టి శ్రీకాంత్, ఎస్కే పాషా, వేణు వర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమగ్ర అభివృద్ధిలో కార్యదర్శులు దే బాధ్యత

- అన్ని పంచాయతీలకు సిసి రోడ్లు
- సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలి
- త్రాగునీటి కోసం సమ్మర్ ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి
- ఉద్యోగులందరూ హెల్మెట్ ధరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, జనవరి 28 (మనం ప్రతినిధి): గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి పంచాయతీ సెక్రటరీలదే భాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం నూతనకల్ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలు ,ఏపీ ఓ ,యంపిఓ, ఆశా వర్కర్లు, డాక్టర్లు,ఇంజనీర్లు, అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు అదేవిధంగా ఆరోగ్యశాఖ సిబ్బందితో మండలంలో ఎన్ని డెలివరీలు జరిగాయి, గ్రామంలో సాధారణ ప్రస వాలు, సిజేరియన్ గురించి అడిగి తెలుసుకున్నారు. సిజేరియన్ ప్రైవేటు హాస్పిటల్లో జరగడం పట్ల కారణాలను తెలుసుకున్నారు, సిబ్బంది గర్భిణీలకు అవగాహనపరిచి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ ఆశ్రిత రెడ్డి పిహెచ్సి కి కరెంటు సమస్య ఉందని అప్పుడప్పుడు లో కరెంటు వస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత శాఖ ఇంజనీర్ తో పి ఎస్ సి ని పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. సిబ్బందితో మండలంలో గర్భిణీలు బాలింత లు శ్యామ్యూమ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషక ఆహారాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలలో ఓ పిల్లల వివరాలు తెలుసుకున్నారు వాళ్ళదే బాలామృతం పిల్లలు ఎప్పటికప్పుడు బరువును పరిశీలించి మంచి ఆహారం అందించాలన్నారు మండలంలోని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల వివరాలు వారికి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల గురించి కలెక్టర్ ఎంఈఓ రాములు ను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నేర్పించాలన్నారు. 10వ తరగతి పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో 75% మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు ఈజీఎస్ పనులలో మహిళా శక్తి ఉపాధి భరోసా లో అన్ని పనులు మంజూరు అయినవి అన్ని గ్రౌండ్ చేశారు మొత్తం 90% గ్రౌండ్ చేయడం జరిగిందని ఏపీఓ శ్రీరాములు తెలిపారు. క్యాటిల్ షేడ్స్ నాడకంపోస్ట్, అజోల షెడ్స్ ఏర్పాటుకు తో చర్యలు తీసుకోవాలని అన్నారు గ్రామ పంచాయతీలలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించి మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎండాకాలంలో నీటి సమస్య తలెత్తే గ్రామాలను ఆర్డబ్ల్యూసీఐ ఉదయ్ కుమార్ కలెక్టర్కు వివరించారు స్వయం సహాయక సంఘాల వివరాలు, బ్యాంకు లింకేజ్ 80% పూర్తయిందని ఏపీఎం రమణాకర్ కలెక్టర్ వివరించారు. ఇద్దరూ విలేజ్ బుక్ కీపర్స్ తల సింగారం లక్ష్మీపురం తండా చెందిన వి బి కే లు పొదుపు సంఘాల డబ్బులు వాడుకోవడంపై ఎలాంటి చర్యలు తీసుకోనందుకు ఏపీఎంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ తో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సొంత బిల్డింగ్ లేని వాటి వివరాలు పంపాలని ఎంపీడీవో పి సునీత కు కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీ సెక్రెటరీ సెక్రటరీలు హౌస్ టాక్స్ కలెక్షన్ పంచాయతీ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా టాక్స్ కలెక్షన్ పూర్తిచేయాలని పంచాయతీ సెక్రటరీలు తమ పంచాయతీలు జరిగే ప్రతి పనిపట్ల పూర్తి వివరాలు తెలిసి ఉండాలి అన్నారు. అలుగునూరు కొత్త తండా కు గ్రామపంచాయతీ బిల్డింగులు మంచూరియా అని త్వరలో పండు మొదలుపెట్టాలని తెలిపారు ఎండాకాలంలో త్రాగునీటి కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు నేటి ఎద్దడి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు అలుగునూరు లో జరుగుతున్న సి ఆర్ ఆర్ పనులలో భాగంగా సిసి రోడ్డు నిర్మాణం ఎంతవరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు మండల అధికారులు ఉద్యోగులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా చాలా ముఖ్యమని ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అలాగే సీట్ బెల్ట్ తప్పక వాడాలని కలెక్టర్ ఈ సందర్భంగా అందరి అధికారులకు సిబ్బందికి తెలిపారు మండల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలకు సేవ చేసే భాగ్యం మీ అందరికీ కలిగిందని సక్రమంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తే అట్టివారిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని ఉద్యోగం బాధ్యతగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ మండల ప్రత్యేక అధికారి ఎం బాలు నాయక్ ఎంపీడీవో పి సునిత అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబివి లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫార్మసీ స్టోర్ రిజిస్టర్ ని పరిశీలించి ఏమైనా మందులు అవసరం ఉంటే ముందుగానే తెప్పించుకొని ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు... ల్యాబ్ టెక్నీషియన్ తో మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే వారికి ఎన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఒపీ రిజిస్టర్ ని పరిశీలించి హాస్పిటల్ కి వచ్చే వారికి సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు.ఎ యన్ యం లతో మాట్లాడుతూ ఎంతమంది ప్రసూతి లు రిజిస్ట్రేషన్ చేపించుకుంటున్నారని అలాగే ఎంత మంది ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతున్నారని తెలుసుకున్నారు ప్రజలలో అవగాహన కల్పించి ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రసూతి సేవలు పొందేలాగా చూడాలని అలాగే సిజేరియన్లు చేయకుండా సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్లకి, సిబ్బంది కి కలెక్టర్ సూచించారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మండలంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ రూమ్ ని పరిశీలించి మధ్యాహ్నం విద్యార్థులకి

వడ్డించే భోజనాన్ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులకి భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. తదుపరి పదవతరగతి గదిలో జరుగుతున్న హిందీ క్లాస్ ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను హిందీ సబ్జెక్ట్ పై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థుల చూసి రాత నోట్స్ ని పరిశీలించారు.విద్యార్థులు మార్చి లో జరగబోయే పదవతరగతి వార్షిక పరీక్షలో నూరు శాతం ఉత్తిర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు అసంపూర్తిగా ఉండటంతో సంబంధిత ఇంజనీరింగ్ అధికారితో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కే జి బి వి లో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియపర్చాలని సూచించారు.

దీంతోపాటు నూతనకల్ మండల పరిధిలోని గుండ్లసింగారం లోని అంగన్వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.అంగన్వాడీ కేంద్రం లో మొత్తం ఏడు మంది ఉన్నారని ఈ రోజు నలుగురు హాజరు అయినారని, వారికి ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ కి అంగన్వాడీ టీచర్ వివరించారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎక్కువ మంది పాఠశాలకి హాజరు అయ్యేలా ప్రజలకి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకి సూచించారు.విద్యుత్ సమస్య ఉందని కలెక్టర్ కి తెలియపర్చగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సూపర్ వైజర్లు చిన్ని, శ్రీలక్ష్మి స్టాఫ్ నర్స్ శైలజ, ల్యాబ్ టెక్నీషియన్ ఉష, యం యల్ హెచ్ పి లు శిరీష, మనీషా, దీపిక కేజీబివి ఉపాధ్యాయురాలు వీరలక్ష్మి, కవిత, జ్యోతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, పద్మజ అంగన్వాడీ టీచర్ పద్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7నుండి మర్చి 16 వరకు మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి28(మనం న్యూస్)ః వచ్చే నెల ఫిబ్రవరి 7 నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను(జాతర) అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళ వారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని,గత సంవత్సరం జరిగిన లోటుపాట్లు జరగకుండా ఈ సంవత్సరం భక్తులు అసౌర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు ,బందోబస్తు రద్దీ నియంత్రణ,పార్కింగ్ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాల్సిందిగా ఆయన

విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు మానిటరింగ్ కమిటీ,వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ,ఫుడ్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ,ఫెస్టివల్ కమిటీ,లా అండ్ ఆర్డర్ అర్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. జాతరకు ముఖ్యమంత్రి,వి. ఐ.పి.లు వచ్చే అవకాశం ఉంటుందని,అందుకు కనుగుణంగా అధికారులు శ్రద్ధగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అధికారులకు అప్పగించిన విధులను సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. కొండ మీదకు మినీ అర్.టి.సి.బస్సులు ఏర్పాటు చేయాలని,ఫిట్నెస్ ను రవాణా శాఖ అధికారులతో తనిఖీ చేయించి ఫిట్నెస్ సరిగా ఉన్న బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. కొండ మీదికి భక్తులు చేరుకునేలా దొడ్డు మధ్య లో దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .అర్బి శాఖ బారికే డింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లుక్షేత్ర స్థాయి పర్యటన చేసి ఏర్పాట్లు పరిశీలించాలని కోరారు.రాబోయే 3,4 సంవత్సరం లలో మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి యోచన మేరకు ప్రత్యేకంగా అధికారులు దేవాలయం ను సందర్శించి తీసుకుని పూర్తి వివరాలతో ప్రణాళిక రూపొందించారని తెలిపారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్ నిర్వహణ,షీ టీమ్ లు,మఫ్టీ టీమ్ లు,ప్రత్యేక పోలీస్ టీమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 12 న స్వామి వారి గరుడ వాహన సేవ, రథోత్సవం,ఫిబ్రవరి 26 న మహా శివ రాత్రి, అలాగే మార్చి 14న శ్రీ అమ్మవారి తిరకల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహన సేవ,విమాన రథోత్సవం ఉంటాయని ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ఇతర రద్దీ రోజులలో సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య తలచకుండా చూడాలని డిపిఓ ను ఆదేశించగా, ఉద్యాన శాఖ ద్వారా బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయం చుట్టుపక్కల పూల అలంకరణతో పాటు ,మొక్కల ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు పోస్టర్ ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,దేవాలయం చైర్మన్,పాలక వర్గ సభ్యులు ఆవిష్కరించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్నెంకొండ దేవస్థానం చైర్మన్ అలహరి మధుసూదన్, డి.అర్.ఓ.కె.వి.వి రవి కుమార్ వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి సేవలు చాలా గొప్పవి



- గ్రామాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయం
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

ఊర్కొండ జనవరి 28(మనం న్యూస్): మాధారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి ఊర్కొండ మండలంలోని పలు గ్రామాల్లో చేస్తున్న సేవలు చాలా గొప్పవని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కొనియాడారు.మండల కేంద్రంలో మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి తన పుట్టినరోజున స్వంత డబ్బులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ లను మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి తన పుట్టినరోజు కానుకగా 13 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఊర్కొండ మండలంలో ఇలాంటి గొప్ప మనసున్న నాయకుడు ఉండడం మండలానికే గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఊర్కొండ మండల అభివృద్ధికి తన వంతు సహకరిస్తాః మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి

ఊర్కొండ మండల అభివృద్ధికి తన వంతు తోడ్పాటునందిస్తానని తెలిపారు.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన సొంత డబ్బులతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి అబ్దుల్ సమీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆదినారాయణ,నాయకులు, వహిదొద్దిన్,మనోహర్ రెడ్డి,కృష్ణయ్య,గణేష్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యలపై పోరాటాలే శరణ్యం

- ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ
- సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం
- ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యుల సమావేశం పిలుపు

మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 28 (మనం న్యూస్)ః జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక సభ్యుల సమావేశం అభిప్రాయపడింది. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, అందుకు జర్నలిస్టులను అప్రమత్తం చేసి పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సమావేశం పిలుపునిచ్చింది. మంగళవారం హైదరాబాద్ లో ఏపీడబ్ల్యూజేఎఫ్-టీడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యవస్థాపక సభ్యుల సమావేశం జరిగింది.టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారు. జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని,పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని పలువురు సీనియర్ పాత్రికేయులు ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని వారు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకోవద్దని,రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేయాలని వారన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి వ్యవస్థాపక సభ్యులంతా కలిసిరావాలని, ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, యం. యాదగిరి, బీవీ శేఖర్, కే.బాపురావు, సీహెచ్ ఐలయ్య, కె. పాండురంగారావు, దామెర జగదీష్, సీహెచ్ విజ యానందరావు,కె.శివప్రసాద్, శ్రీనివాస్, రాజలిం గం,పి.భాస్కర్ రెడ్డి, ఎండీ యూసుఫ్, ఉమామ హేశ్వర రావు, పద్మనాభరావు, రవికుమార్, కె.సుకుమార్, ఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ, జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులందరిని శాలువాలతో సత్కరించారు.

వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



వరంగల్, జనవరి 28(మనంన్యూస్)ః రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్ లు డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ ఫుర్ఖాన్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమతిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉంది

- ప్రమాదాలు చెడు అలవాట్లు గుర్తించాలి
- డిఎస్పి శ్రీధర్ రెడ్డి

అనంతగిరి, జనవరి 28 (మనం న్యూస్)ః దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉందని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. సామాజిక అంశాలు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ డీస్పీ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తద్వారా దేశం యువశక్తిని కోల్పోతుందని ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయని కావున ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్ప్ పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు. అనంతరం ఎం.వి.ఐ జిలాని మాట్లాడుతూ ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపవద్దని కోరారు మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులు అందరూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం వారు సామాజిక అంశాలు రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎంవీఐ ఎండీ జిలాని, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, స్థానిక ఎస్ఐ నవీన్ కుమార్, అనురాగ్, ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, ఏఓ పాండురంగ ప్రసాద్, భూపతి రావు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎంవీ శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరావు, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురులింగం, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ జానీ పాషా, రవీందర్ నాయక్, సాయికృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం

మహబూబ్ నగర్ బ్యూరో, 28జనవరి, (మనం న్యూస్)ః జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళ వారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. టి ఫైడ్ ద్వారా షెడ్యూల్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు 6 మందికి ,షెడ్యూల్ తెగల వారికి 17 మందికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు, ,మారుతి డిజైర్,ఇతర వాహనాలకు, , పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, ఎల్.డి.యం.భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు . జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రీన్ ఇండస్ట్రియల్ సెజ్ లో రా వాటర్ సరఫరా పై సమావేశం లో చర్చించారు.గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ టి.జి. ఐ. ఐ.సి.వి.సి అండ్ ఏం.డి కి,పరిశ్రమల శాఖ జి.ఎం.కు మిషన్ భగీరథ ద్వారా రా వాటర్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్లు వారు నివేదించారు.ఈ అంశంపై సమావేశం లో చర్చించారు.టి.జి. ఐ ఐ సి ద్వారా వాటర్ సరఫరా కు కావలసిన నిధులు త్వరగా మంజూరు చేస్తే పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆప్ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం డిజిటల్ ప్లాట్ ఫాం ను ప్రారంభించిందని,ఈ సంస్థ ఉద్యోగార్థులు,ఉద్యోగ దారుల మధ్య వారధి గా పని చేస్తుందని ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు మంగళవారం డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆప్ తెలంగాణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించారు.ఉద్యోగాలు కోరే నిరుద్యోగులు,ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

జిల్లా స్థాయి ఎక్స్పోర్ట్ కమిటీ సమావేశం

జిల్లా స్థాయి ఎక్స్పోర్ట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు,కమిటీ సభ్యులతో జిల్లాలో ఎగుమతి కి అవకాశం ఉన్న వస్తువులు చర్చించారు. జిల్లాలో ఎగుమతి కి బంగిన పల్లి మామిడిపండు ను సమావేశం లో నిర్ణయించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి డైరెక్టర్ జనరల్ పారన్ ట్రేడ్ హైద్రాబాద్ కు,కమిషనర్ కు పరిశ్రమల శాఖ కి పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత ఆలోచన విధానంతో విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

- కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి

కల్వకుర్తి, జనవరి 28(మనం న్యూస్)ః ఉన్నత ఆలోచన విలువలతో కూడిన విధానంతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి పేర్కొన్నారు.మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి ట్రస్టు భవనంలో సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ పాఠశాల,యూత్ ఫర్ సేవల ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సుకు కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, జూనియర్ న్యాయమూర్తి కావ్య,వందేమాతరం ఫౌండర్ రవీందర్,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాభ్యాసం కొనసాగిస్తే ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు.10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నాగర్ కర్నూలు జిల్లా విద్యా శాఖ,స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ప్రేరణ సదస్సులో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.రాబోయే వార్షిక పరీక్షలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడమే కాకుండా,మంచి మార్కులు సాధించడానికి అవసరమైన పద్ధతులు,క్రమశిక్షణ, సమయ నిర్వహణ వంటి అంశాలను ఈ సదస్సులో వివరించారు.అనంతరం వందేమాతరం ఫౌండర్ రవీందర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాల సాధనకు ప్రేరణాత్మకమైన సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల గెజిటెడ్ ఉపాధ్యాయులు,యూత్ ఫర్ సేవా సభ్యులు అనిల్ భగత్, సునీల్,తదితరులు పాల్గొన్నారు..

ఇంగ్లండ్ ఆర్‌రౌండ్ షో

- మూడో టీ20లో భారత్ పరాజయం
- 26పరుగుల తేడాతో ఇంగ్లండ్ గెలుపు

ఐదు టీ20ల సిరీస్ లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా భారత్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించింది. 26 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా 9 వికెట్లు కోల్పోయి 145 పరుగులకే పరిమితమైంది. భారత బ్యాటర్లలో హార్దిక్ పాండ్యా (40; 35 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సు) ఒక్కడే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. అభిషేక్ శర్మ (24), సూర్యకుమార్ యాదవ్ (14), అక్షర్ పటేల్ (15) పెద్దగా రాణించలేదు. గత మ్యాచ్ సెంచరీ హీరో తిలక్ వర్మ (18) ఈ సారి ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఒవర్టన్ 3 వికెట్లు పడగొట్టగా.. జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్సే చెరో 2 వికెట్లు పడగొట్టారు. రషీద్, మార్క్ వుడ్ తలో వికెట్ తీశారు. ఈ సిరీస్ లో ప్రస్తుతం భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. నాలుగో టీ20 శుక్రవారం (జనవరి 31) పుణె వేదికగా జరగనుంది.

త్రిష ఆల్‌రౌండ్ ప్రదర్శన..

స్కాట్లాండ్ పై భారత్ ఘన విజయం

అండర్-19 మహిళల వరల్ కప్ లో భారత అమ్మాయిలకు ఎదురులేకుండా పోయింది. సూపర్ సిక్స్ లో భాగంగా రెండో మ్యాచ్ లోనూ ఘన విజయం సాధించింది. తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. మొదట బ్యాటింగ్ లో సెంచరీ చేసిన త్రిష.. బౌలింగ్ లోనూ కీలకమైన మూడు వికెట్లు పడగొట్టింది. దీంతో స్కాట్లాండ్ ను భారత్ 150 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ 14 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూలిపోయింది. ఓపెనర్లు పిప్పా (12), వాల్ సింగమ్ (12), పిప్పా స్రోల్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. భారత్ బౌలర్లలో శుక్ల 4 వికెట్లు పడగొట్టగా, వైష్ణవి శర్మ, త్రిష చెరో 3 వికెట్లు తీశారు. ఆల్ రౌండ్ ప్రదర్శన చేసిన త్రిషకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది. వరల్ కప్ లో ఇప్పటికే భారత్ సెమీస్ చేరిన సంగతి తెలిసిందే. జనవరి 31న సెమీ ఫైనల్ మ్యాచ్ లు జరగనున్నాయి.

అదరగొట్టిన త్రిష

తెలుగు యువ క్రికెటర్ గొంగడి త్రిష (110₹: 59 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సు) రికార్డు సెంచరీ బాదింది. కేవలం 53 బంతుల్లోనే శతకం చేసింది. దీంతో అండర్-19 టీ20ల్లో తొలి సెంచరీ నమోదు చేసిన బ్యాటర్ గా రికార్డు సృష్టించింది. ఈ టోర్నీలో ప్రతి మ్యాచ్ లోనూ త్రిష నాణ్యమైన ఆటతీరుతో అభిమానులను అలరిస్తోంది. ఇప్పటికే సెమీస్ కు చేరుకున్న భారత్.. సూపర్ సిక్స్ లో తన చివరి మ్యాచ్ లోనూ భారీ స్కోరు చేసింది. ఇది కూడా అండర్ 19 టీ20ల్లో రికార్డే. ఓపెనర్లు త్రిష - కమలిని కలిసి తొలి వికెట్ కు 147 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ తర్వాత కమలిని ఔటైనా.. భారత ఇన్నింగ్స్ మాత్రం ఆగలేదు. సానికాతో కలిసి చివరి వరకూ క్రీజ్ లో ఉన్న త్రిష రెండో వికెట్ కు 61 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. ఈ క్రమంలో అండర్ 19 వరల్ కప్ లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్ గా ఘనత సాధించింది.

ఈ సంచలన ఇన్నింగ్స్ తో త్రిష క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఒక టీ20 మ్యాచ్ లో శతకం చేయడంతోపాటు మూడు వికెట్లు పడగొట్టిన తొలి క్రికెటర్ గా రికార్డు సృష్టించింది.

2024 ఐసీసీ అవార్డుల విజేతలు వీరే..!

2024 ఐసీసీ అవార్డుల ప్రకటన ప్రక్రియ జనవరి 24న మొదలై, ఇవాల్టితో (జనవరి 28) ముగిసింది. మూడు ఫార్మాట్లలో పురుషులు, మహిళల విభాగాల్లో వ్యక్తిగత అవార్డులతో పాటు టీమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను రివీల్ చేశారు. గతేడాదికి సంబంధించి మొత్తం 12 వ్యక్తిగత అవార్డులు, 5 ఐదు టీమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు ప్రకటించబడ్డాయి.

వ్యక్తిగత విభాగాల్లో ఐసీసీ అవార్డులు (2024)..

- ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ (సర్ గ్యారీ ఫీల్ సోబర్స్ ట్రోఫీ)-జస్ప్రీత్ బుమ్రా (నామినీలు-హ్యారీ బ్రూక్, ట్రవిస్ హెడ్, జో రూట్)
- ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ (రేచల్ హెహోయ్ ఫ్లింట్ ట్రోఫీ)-మేలీ కెర్ (నామినీలు-చమారీ ఆటపట్టు, అన్నాబెల్ సదర్లాండ్, లారా వోల్వార్డ్ట్)
- ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-జస్ప్రీత్ బుమ్రా (నామినీలు-హ్యారీ బ్రూక్, కమిందు మెండిస్, జో రూట్)
- ఐసీసీ వుమెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-స్మృతి మంధన (నామినీలు-చమారీ ఆటపట్టు, అన్నాబెల్ సదర్ ల్యాండ్, లారా వోల్వార్డ్ట్)
- ఐసీసీ మెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్- అజ్మతుల్లా ఒమర్జాయ్ (నామినీలు-వనిందు హసరంగ, కుసాల్ మెండిస్, షెర్ఫాన్ రూథర్ ఫోర్డ్)
- ఐసీసీ ఎమర్జింగ్ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-అన్నెరీ డెర్క్సెన్ (నామినీలు-సస్కియా హోర్లీ, శ్రేయాంక పాటిల్, ఫ్రేయా సర్జెంట్)
- ఐసీసీ ఎమర్జింగ్ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-కమిందు మెండిస్ (నామినీలు-సైమ్ అయూబ్, గస్ అట్కిన్సన్, షమార్ జోసఫ్)
- ఐసీసీ వుమెన్స్ అసోసియేట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-ఈషా ఓఝా
- ఐసీసీ మెన్స్ అసోసియేట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-గెర్హార్డ్ ఎరాస్మస్
- ఐసీసీ అంపైర్ ఆఫ్ ద ఇయర్-రిచర్డ్ ఇల్లింగ్వర్త్
- ఐసీసీ మెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-అర్షదీప్ సింగ్ (నామినీలు-బాబర్ ఆజమ్, ట్రవిస్ హెడ్, సికందర్ రజా)
- ఐసీసీ వుమెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-మేలీ కెర్ (నామినీలు- చమారీ ఆటపట్టు, ఓర్లా ప్రెండర్ గాస్ట్, లారా వోల్వార్డ్ట్)

ఫార్మాట్ల వారీగా టీమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు..

ఐసీసీ మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024: రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ ఆజం, నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), సికందర్ రజా, హార్దిక్ పాండ్యా, రషీద్ ఖాన్, వనిందు హసరంగా, జస్ప్రీత్ బుమ్రా, అర్షీప్ సింగ్.

ఐసీసీ వుమెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024: లారా వోల్వార్డ్ట్ (కెప్టెన్), స్మృతి మంధాన, చమరి అతపత్తు, హేలీ మాథ్యూస్, నాట్ స్కివర్-బ్రంట్, మెలీ కెర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), మరిజాన్ కప్ప్, ఓర్లా ప్రెండర్ గాస్ట్, దీప్తి శర్మ, సదియా ఇక్బాల్.

ఐసీసీ మెన్స్ టెస్ట్ టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024: యశస్వి జైస్వాల్, బెన్ డకెట్, కేన్ విలియమ్సన్, జో రూట్, హ్యారీ బ్రూక్, కమిందు మెండిస్, జామీ స్మిత్ (వికెట్కీపర్), రవీంద్ర జడేజా, పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), మాట్ హెన్రీ, జస్ప్రీత్ బుమ్రా.

ఐసీసీ మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024: సైమ్ అయూబ్, రహ్మానుల్లా గుర్బాజ్, పాతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్ (వికెట్కీపర్), చరిత్ అసలంక (కెప్టెన్), షెర్ఫేన్ రూథర్ఫోర్డ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, వనిందు హసరంగ, షాహీన్ షా అఫ్రిది, హరిస్ రౌఫ్, అల్లా ఘజన్ ఫర్.

ఐసీసీ వుమెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ 2024: స్మృతి మంధాన, లారా వోల్వార్డ్ (కెప్టెన్), చమర్తి అథపత్తు, హేలీ మాథ్యూస్, మారిజాన్ కాప్, ఆష్లీ గార్డనర్, అన్నాబెల్ సదర్లాండ్, అమీ జోన్స్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, కేట్ క్రాస్.

మనం మూవీ+ manammovie

పవన్ పాన్ ఇండియా ట్రీట్..

వెనుక ఏం జరిగిందో ఆరోజున రివీల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో అవైటెడ్ పాన్ ఇండియా సినిమా అందులోని తన మొదటి పాన్ ఇండియా సినిమా హరిహర వీరమల్లు కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమాని దర్శకుడు జ్యోతి కృష్ణ అలాగే క్రిష్ జాగర్లమూడిలు తెరకెక్కించగా రీసెంట్ గానే ఈ సినిమా నుంచి వచ్చిన మొదటి సాంగ్ మాట వినాలి మంచి ట్రీట్ ఇచ్చింది.

అయితే ఈ సాంగ్ తో ఊహించని విధంగా పవన్ కళ్యాణ్ పాన్ ఇండియా 5 భాషల్లో కూడా తానే ఈ పాట పాడి ట్రీట్ ఇవ్వడం విశేషం. ఒకో భాషలో పవన్ పాడిన తీరు, ఆ వైవిధ్యత చూసి పవన్ ఫ్యాన్స్ షాకయ్యారు. దీనితో అసలు ఈ సాంగ్ వెనుక ఏం జరిగింది అనేది రివీల్ చేయడానికి మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు.

ఈ జనవరి 29న మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకి ఆ సాంగ్ రికార్డింగ్ మేకింగ్ వీడియో లాంచ్ చేస్తున్నట్టుగా తెలిపారు. దీనితో అభిమానులు ఈ వీడియో కోసం ఇపుడు ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తుండగా ఏ ఎం రత్నం నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ మార్చ్ 28నే సినిమాని రిలీజ్ కి తీసుకొస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.

భారీ మల్టీస్టారర్ సెట్ చేసిన అట్లీ?

తమిళ సినిమా దగ్గర ఉన్నటువంటి యంగ్ అండ్ స్టార్ దర్శకుల్లో వరుస హిట్స్ దర్శకుడు అట్లీ ఒకరు. మరి అట్లీ తెరకెక్కించిన జవాన్ సినిమా హిట్ తర్వాత మరో సినిమా ఇంకా చేయలేదు. దీనితో తన నెక్స్ట్ సినిమా ఎలా ఉంటుంది ఎవరితో ఉంటుంది అనేది మంచి ఆసక్తిగా మారింది. అయితే షారుఖ్ ఖాన్ తోనే జవాన్ 2 కానీ లేదా మరో సినిమా ఉంటుంది అని కానీ పలు రూమర్స్ వచ్చాయి కానీ ఏదీ ముందుకు కదల్లేదు. అయితే ఓ క్రేజీ బజ్ ఇపుడు వైరల్ గా మారింది.

అట్లీ ఒక భారీ మల్టీస్టారర్ సెట్ చేసినట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో కోలీవుడ్ నుంచి సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే బాలీవుడ్ నుంచి కండల వీరుడు సల్మాన్ ఖాన్ లతో ఓ సాలిడ్ ప్రాజెక్ట్ ని ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది వేచి చూడాలి. ఆల్రెడీ సల్మాన్ ఖాన్ మరో తమిళ దర్శకుడు ఏ ఆర్ మురుగదాస్ తో సికందర్ అనే భారీ సినిమా ప్రస్తుతం చేస్తున్న సంగతి తెలిసిందే.

‘ఫౌజీ’ పుకార్లపై డైరెక్టర్ క్లారిటీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న చిత్రాల్లో దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్లో ఓ పీరియాడిక్ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ కూడా ఉంది. ఈ సినిమాకు ‘ఫౌజీ’ అనే టైటిల్ ను మేకర్స్ ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమా నుంచి ఎప్పుడెప్పుడు ఏ వార్త వస్తుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. కాగా, ఈ సినిమాలో ప్రభాస్ ఓ సైనికుడి పాత్రలో నటిస్తాడని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ సినిమా కథను దర్శకుడు హను రాఘవపూడి తొలుత వేరొక హీరోకి చెప్పాడని.. ఆ తర్వాతే ప్రభాస్ తో ఈ సినిమాను స్టార్ట్ చేశాడనే టాక్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది. దర్శకుడు హను ఈ సినిమా కథను ముందుగా న్యాచురల్ స్టార్ నానికి వినిపించాడని వార్తలు వినిపించాయి. అయితే, తాజాగా హను రాఘవపూడి ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చారు. తాను ఈ చిత్రాన్ని ప్రభాస్ ను దృష్టిలో పెట్టుకునే రాశానని.. ఈ మూవీ కథ షూటింగ్ జరుగుతున్న కొద్దీ డెవలప్ అవుతోందని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ‘ఫౌజీ’ కథపై వస్తున్న పుకార్లకు డైరెక్టర్ ఫుల్ స్టాప్ పెట్టాడని చెప్పాలి. ఇక ఈ సినిమాలో ఇమాన్వి హీరోయిన్ గా పరిచయం అవుతోంది. ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

ఆ నిర్మాత మాటలకు ఇబ్బందిపడ్డాను

క్యాస్టింగ్ కౌచ్ పై ‘దంగల్’ నటి

అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ ‘దంగల్’ సినిమాతో కెరీర్ ఆరంభించారు ఫాతిమా సనా షేక్. ఇందులోని ఆమె పాత్రకు విశేష ఆదరణ లభించింది. తెలుగులో ‘నువ్వు నేను ఒక్కటవుదాం’ అనే చిత్రంలోనూ నటించి మెప్పించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలోనే క్యాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కొన్నట్లు చెప్పారు. హైదరాబాద్ వచ్చినప్పుడు ఓ నిర్మాత మాటలకు తాను ఇబ్బందిపడినట్లు తెలిపారు. ‘‘బాలీవుడ్ లో అడుగుపెట్టడానికి ముందు సౌత్ ఇండస్ట్రీలో ఓ అవకాశం వచ్చింది. అది నా కెరీర్ ను మలుపు తిప్పుతుందని భావించా. హైదరాబాద్ లో ఆ చిత్ర నిర్మాతను కలిసినప్పుడు ఆయన నాతో అనుచితంగా ప్రవర్తించారు. ‘మీకు అవకాశం కావాలంటే ప్రతి పనిని చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఏది చేయడానికైనా అంగీకరించాలి’ అన్నారు. సినిమాకు ఏం అవసరమైనా నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పాను. ఆ నిర్మాత క్యాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్ గా మాట్లాడారు. దీంతో ఇబ్బందిపడి మౌనంగా వచ్చేశాను’’ అని తెలిపారు. ఇండస్ట్రీలో కొత్త వారికి అవకాశం రావడం చాలా కష్టమని ఫాతిమా సనా షేక్ అన్నారు. ఒకవేళ ఎంతో కష్టపడి అవకాశం అందుకున్నా రిఫరెన్స్ పేరుతో నిర్మాతలే 15 శాతం పారితోషికాన్ని తీసుకుంటారని చెప్పారు. గతంలోనూ ఫాతిమా లైంగిక వేధింపుల గురించి మాట్లాడారు. లైగింక వేధింపుల కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితులు కేవలం చిత్ర పరిశ్రమలోనే కాకుండా అన్నిరంగాల్లోనూ ఉంటాయని అర్థం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి స్త్రీ ప్రతిరోజూ వీటిని ఎదుర్కొంటుందన్నారు.

నీల్ సినిమాలో తారక్ ఇలా కనిపించనున్నాడా?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన రీసెంట్ హిట్ దేవర తర్వాత భారీ పాన్ ఇండియా

సినిమా వార్ 2 లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా కాకుండా మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమాపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా ఈ చిత్రంలో తారక్ రోల్ పై ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. దీనితో తారక్ పాత్ర ఈ సినిమాలో గ్రే షేడ్ లో ఉంటుందని తెలుస్తుంది. ఒక కనికరం లేని మొరటు హీరోగా తాను కనిపిస్తాడట. దీనితో సినిమాలో మాత్రం ఓ రేంజ్ లో తాను కనిపించనున్నాడని చెప్పాలి. ఇక ఈ చిత్రం షూటింగ్ మొదలు కావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్ వారు భారీ బడ్జెట్ తో గ్రాండ్ లెవెల్లో నిర్మాణం వహిస్తున్నారు.

వెట్రిమారన్ తో సినిమా వద్దు.. తారక్ ఫ్యాన్స్ ట్విస్ట్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఎలాంటి పొటెన్షియల్ ఉన్న నటుడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే ఇలాంటి స్టార్ తో ఏ దర్శకుడు అయినా వర్క్ చెయ్యాలి అని అనుకుంటారు. ఇక ఒక సరైన నటుడు తగిల్తే సాలిడ్ సినిమాలు అందించే దర్శకుడు.. ఇలాంటి కాంబినేషన్ పడితే మూవీ లవర్స్ కి అలాగే వారి అభిమానులకి కూడా మంచి ట్రీట్ ఉంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ నే ఎన్టీఆర్ అలాగే దర్శకుడు వెట్రిమారన్ ల కలయిక అని చెప్పవచ్చు. అయితే ఈ క్రేజీ కాంబినేషన్ లో ఒక సినిమా కావాలని కోరుకున్న తారక్ అభిమానులు ఇపుడు తమకి ఈ దర్శకునితో సినిమా వద్దని చెప్తున్నారు. దీనికి కారణం వెట్రిమారన్ నుంచి లేటెస్ట్ గా వచ్చిన బ్యాడ్ గర్ల్ టీజర్. ఈ టీజర్ ఇపుడు ఊహించని కాంట్రవర్సీలు రేపుతున్న నేపథ్యంలో వెట్రిమారన్ ఇలాంటి సినిమాలు నిర్మిస్తూ తన మర్యాద పోగొట్టుకుంటున్నారు అని తనపై చాలా నెగిటివ్ కామెంట్స్ కూడా వస్తున్నాయి. దీనితో సోషల్ మీడియాలో చాలా మంది తారక్ ఫ్యాన్స్ వెట్రిమారన్ తో సినిమా వద్దని చెప్పేస్తున్నారు. ఒకవేళ ప్లాన్స్ ఉన్నా కూడా ఆపేయాలని సూచిస్తున్నారు. ఇది మాత్రం వీరి నుంచి ఊహించని ట్విస్ట్ అనే చెప్పాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.